
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



తిరుపతి

జిల్లా వార్తలు

సోమవారం 5 ఆగస్టు 2024

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

వైసీపీ హయాంలో నాయకుల చేతివాటం

- సచివాలయం, ఆర్బీకే నిర్మాణాల మెటీరియల్ స్వాహా
- పరిశ్రమల్లో రోడ్లకు, అపార్ట్‌మెంట్ నిర్మాణాలకు వాడేసిన వైనం

ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం తెప్పించిన మెటీరియల్‌ను వైసీపీ నాయకులు బొక్కేశారు. విచారణ జరిపి రికవరీ చేయాల్సిన అధికారులు మిన్నకుండిపోయారు. దీంతో భవన నిర్మాణాలు పునాదుల స్థాయిలోనే నిలిచిపోయాయి. - తడ



పునాదుల స్థాయిలో ఆగిపోయిన పిచ్చిమొక్కల మధ్య మాంబట్టులోని రైతు భరోసా కేంద్రం

మాంబట్టులో పిల్లర్లస్థాయిలోనే నిలిచిపోయిన సచివాలయ భవనం

పునాదుల స్థాయిలోనే నిలిచిన విన్నమాల సచివాలయ భవనం

వైసీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు(ఆర్బీకే)లు, పాలకేంద్రాల కోసం భవన నిర్మాణాలకు అనుమతించడం అప్పటి అధికార పార్టీ నాయకులకు వరంగా మారింది. సచివాలయం, ఆర్బీకేలకు సుమారు రూ.65 లక్షలు, హెల్త్ సెంటర్, డెయిరీ నిర్మాణాల కోసం సుమారు రూ.35లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిర్మాణాలను అప్పటి ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులకు అప్పగించారు. ఇక్కడే కొందరు నాయకులు చేతివాటం చూపి ఆ నిర్మాణాల కోసం వచ్చిన సిమెంట్, ఇసుక, ఇతర వస్తువులను స్వాహా చేశారు. తడ మండలం మాంబట్టు పంచాయతీ పరిధిలో 112 టన్నుల (2,240 బస్తాలు) సిమెంట్‌ను, సుమారు 150 యూనిట్ల ఇసుకను అధికారులు సరఫరా చేశారు. సచివాలయం పిల్లర్ల వరకు తీసుకురాగా, ఆర్బీకే పునాదులస్థాయిని దాటలేదు. పాలకేంద్రం, హెల్త్ సెంటర్ నిర్మాణం ఊసేలేదు. వాస్తవంగా అక్కడ జరిగిన నిర్మాణాల కోసం 150 నుంచి 200 బస్తా సిమెంట్, 20 యూనిట్ల ఇసుక వినియోగించి ఉంటారనుకుంటే 500 బస్తాల సిమెంట్ వినియోగించినట్లుగా ఎంబుక్ నమోదు చేశారు. ఆ మేరకు నిర్మాణాల కోసం ఖర్చు అయినట్లుగా సుమారు రూ.4.50 లక్షలను డ్రా చేసేసుకున్నారు. మిగిలిన సుమారు రెండువేల బస్తాల సిమెంట్, 130 యూనిట్ల ఇసుక పక్కదారి పట్టినా పట్టించుకున్నవారు లేరు.

ఆగిపోయిన నిర్మాణాలు

- నాయుడుపేట మండలం విన్నమాలలో సచివాలయ నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. పునాదుల స్థాయిలో వుండగా విన్నమాల పంచాయతీని నాయుడుపేట మున్సిపాలిటీలో విలీనం చేశారు. దాంతో విన్నమాలలో సచివాలయ నిర్మాణం నిలిపివేశారు. అప్పటికే నిర్మించిన బేస్‌మెంట్‌కు పోను మిగిలిన 800 బస్తాల సిమెంట్, ఇసుక నాయకులు స్వాహా చేసినా అధికారులకు కనబడలేదు.
- దొరవారిసత్రం మండలం ఉచ్చూరులో సచివాలయం, ఆర్బీకేల నిర్మాణం కోసం 500 బస్తాల సిమెంట్‌ను అధికారులు మంజూరు చేయగా, ఆ నిర్మాణం గుంతలస్థాయిలోనే నిలబడిపోయింది. మంజూరైన 500 బస్తాల సిమెంట్‌ను నాయకులు పక్కదారి పట్టించేశారు.

ప్రైవేట్ నిర్మాణాలకు వాడేశారు

పక్కదారిపట్టిన మెటీరియల్‌ను నాయకులు సొంత అవసరాలకు వాడుకున్నారు. తడ మండలం మాంబట్టులో పక్కదారి పట్టిన సుమారు 2వేల బస్తాల సిమెంట్, 130 యూనిట్ల ఇసుకతో సెజ్‌లోని ఓ పరిశ్రమకు సుమారు 10 లక్షల రూపాయలతో రోడ్డు వేశారు. అలాగే అక్కడే ఓ పరిశ్రమ 12 లక్షల రూపాయల సీఎస్ఆర్ నిధులతో నిర్మించతలపెట్టిన అంగన్‌వాడీ భవనాన్ని కాంట్రాక్ట్ తీసుకొని కొందరు చోటానాయకులు ఈ ప్రభుత్వ మెటీరియల్‌తో నిర్మించి సొమ్ము చేసుకున్నారు. మిగిలిన మెటీరియల్‌ను సూళ్లూరుపేటలోని ఒక ప్రైవేట్ ఇంటికి వినియోగించారు. ప్రస్తుత ప్రభుత్వం విచారణ జరిపిస్తే ఇలాంటి గోల్‌మాల్ వ్యవహారాలు బయటపడే అవకాశముంది. పక్కదారి పట్టిన లక్షల రూపాయల విలువైన మెటీరియల్‌ను రికవరీ చేయవచ్చు.



సైబర్ నేరగాళ్లు దొరక్కుంటే కేసులు క్లోజ్!

- బాధితులకు న్యాయం జరక్క అల్లాడుతున్న వైనం

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 4: సైబర్ కేసుల్లో నేరగాళ్లు దొరక్కుంటే అటువంటివి క్లోజ్ చేస్తున్నారన్న విమర్శలున్నాయి. దీంతో బాధితులకు న్యాయం జరక్క అల్లాడిపోతున్నారు. ప్రతి రోజూ నమోదవుతున్న కేసుల్లో 30 శాతం మందికి మాత్రమే న్యాయం జరుగుతోంది. మిగిలిన కేసుల్లో నేరగాళ్లను అధికారులు గుర్తించలేక మిన్నకుండిపోతున్నారు. జిల్లాలో సైబర్ నేరాలు పెరిగిపోతుండడంతో 2019లో తిరుపతి కేంద్రంగా జిల్లా సైబర్ క్రైం వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది మాత్రం 2021 నుంచే. అంటే మూడున్నరేళ్లుగా ఈ వ్యవస్థ పనిచేస్తోంది.అయితే ఇక్కడ పటిష్ఠమైన వ్యవస్థ ఉందా.. అంటే లేదనే సమాధానం వినిపిస్తోంది.



సైబర్ క్రైంపై అవగాహన వాల్‌పోస్టర్

వందల్లో కేసులు.. పదుల్లో రికవరీ

జిల్లా పరిధిలో ఏటా వందలాది కేసులు నమోదవుతున్నాయి. ఇందులో కేవలం పదుల సంఖ్యలో మాత్రం బాధితులకు న్యాయం జరుగుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం 2019లో 109 కేసులు నమోదయ్యాయి. ఇందులో 30 కేసులు మాత్రమే బాధితులు పోగొట్టుకున్న నగదు రికవరీ చేయించారు. 2020లో 128 కేసులు, 2021లో 220 కేసులు నమోదవగా ఇందులో 25 నుంచి 30 శాతం కేసుల్లో మాత్రమే బాధితులు పోగొట్టుకున్న నగదును రికవరీ చేయించారు. 2022 నుంచి 2024 జూలై 25వ తేదీవరకు 471 కేసులు నమోదవగా 30 శాతం కేసుల్లో మాత్రమే పోలీసులు నిందితులను అరెస్టు చేసి.. బాధితులకు న్యాయం చేయగలిగారు. ఇక ఐదేళ్ల కాలంలో బాధితులు రూ.15కోట్లకుపైగా సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోగా, ఇప్పటివరకు రూ.3.80 కోట్లను మాత్రమే రికవరీ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

గోల్డెన్ అవర్‌లోనే ఫిర్యాదు చేయాలి

బాధితులు గంట (గోల్డెన్ అవర్)లోనే సైబర్ క్రైంకు ఫిర్యాదు చేయాలి. అపుడే పోగొట్టుకున్న నగదు తిరిగి వచ్చే అవకాశం ఉంటుంది. దీనికోసం 1930 నెంబరుకు ఫోన్ చేయాలి.

- వినోద్‌కుమార్, సైబర్ క్రైం సీఐ

మిస్టరీగానే కేసులు

జిల్లా వ్యాప్తంగా రోజుకు కనీసం 5 నుంచి 10 కేసులు నమోదవుతున్నాయి. సెల్‌ఫోన్ నెంబరు, బ్యాంకు ఖాతా, పాన్ లేదా ఆధార్ నెంబరు ఉంటేనే పోలీసులు కూడా నిందితులను పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అందువల్ల 85 శాతం కేసుల్లో నిందితులు చిక్కక మిస్టరీగానే ఉంటున్నాయి. బాధితులేమో స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

ఉపాధి కూలీల ఆకలి కేకలు

- కూలి చెల్లింపులు రూ.70 కోట్ల వరకు ఆగిపోవడమే కారణం



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్ ఫొటో)

కోట, ఆగస్టు 4: ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలు ఆకలితో అలమటిస్తున్నారు. వీరికి రావాల్సిన రూ.70 కోట్ల వరకు కూలి చెల్లించక పోవడమే దీనికి కారణం. జిల్లాలోని 33 మండలాల్లో లక్షలాదిమంది కూలీలకు పది వారాలుగా కూలి చెల్లింపులు నిలిపివేశారు. చేసిన పనులకు నగదు ఎప్పుడిస్తారని ఉపాధి సిబ్బంది చుట్టూ కూలీలు రోజూ తిరుగుతూనే ఉన్నారు. కూలీలకు సమాధానం చెప్పలేక సిబ్బంది కూడా సతమతమవుతున్నారు. ఈ ఏడాది మే రెండో వారం వరకు డ్వామా అధికారులు.. కూలీలకు నగదు చెల్లించారు. తర్వాత చెల్లింపులు జరగలేదు. కొన్ని మండలాల్లో 10 వారాలు, మరికొన్ని మండలాల్లో 12 వారాలపాటు నిలిపేసినట్లు తెలిసింది. ప్రధానంగా కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లోని కూలీలైతే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కూలి డబ్బులు చెల్లించాలని కూలీలు కోరుతున్నారు. దీనిపై డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు చెల్లింపులు నిలిపివేసింది వాస్తవమే అన్నారు. మరో వారం రోజుల్లో జిల్లావ్యాప్తంగా కూలీలకు వారి బ్యాంకు ఖాతాలో కూలి డబ్బు జమ చేస్తామన్నారు.

ముక్కంటి రాహు-కేతు పూజల్లో రికార్డు

|| ఆదివారం ఒక్కరోజే 9,168 టిక్కెట్ల విక్రయాలు ||

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాహు-కేతు పూజల సంఖ్య ఆల్‌టైం రికార్డుగా నమోదైంది. ఆలయంలో ఐదు రకాల ధరల టిక్కెట్లపై వేర్వేరుగా రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు జరిగే విషయం తెలిసిందే. 14 నెలల కిందట ఐదు రకాల టిక్కెట్లు 7,200 అమ్ముడు కావడం రికార్డుగా నమోదైంది. తాజాగా ఆషాడ అమావాస్య ఆదివారం కలిసి రావడంతో ఈ ఒక్కరోజే 9,168 రాహుకేతు పూజా టిక్కెట్లు అమ్ముడై సరికొత్త రికార్డుగా నమోదైంది. ఉదయం నుంచి సాయంత్ర వరకు ముక్కంటి ఆలయంలోని రాహుకేతు మండపాలు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి.

ఐదు రకాల టిక్కెట్ల వివరాలిలా..

రూ.500 టిక్కెట్లు 5,183, రూ.750.. 2,288, రూ.1,500.. 933, రూ.2,500.. 610, రూ.5వేల టిక్కెట్లు 154 కలిపి మొత్తం 9,168 రాహుకేతు పూజలు జరిగినట్లు ఈవో ఎస్‌వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. అలాగే ఐదు రకాల ప్రసాదాలు 29,505 ప్యాకెట్లు విక్రయం జరగడంతో ఈ సంఖ్య కూడా రికార్డుస్థాయికి దగ్గరగా నమోదైంది. కాగా, ఆదివారం ఒక్కరోజే వివిధ పూజలు, సేవలు టిక్కెట్ల ద్వారా ఆలయానికి రూ.1.95కోట్లు వచ్చిందని ఈవో చెప్పారు.



రూ.500 రాహు-కేతు పూజా మండపం వద్ద బారులు తీరిన భక్తులు



ప్రజల సొమ్ముతో వైసీపీ నాయకుల జల్సాలు

- తిరుపతి కార్పొరేషన్‌లో రూ.3కోట్ల స్కామ్
- పనిచేయకనే 90మందికి జీతాల చెల్లింపు: జనసేన

తిరుపతి (జీవకోన), ఆగస్టు 4: ప్రజల సొమ్ముతో గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు జల్సాలు చేశారని తిరుపతి జనసేన ఇన్‌చార్జి కిరణ్ రాయల్ మండిపడ్డారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతి కార్పొరేషన్‌లో రూ.3కోట్లు స్నాక్స్ స్కామ్ జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో అన్నీతానై వ్యవహరించిన అప్పటి డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి, వైసీపీ కార్పొరేటర్లు ప్రజలకు చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడో ఓసారి మీటింగ్ పెట్టుకుని రూ.3కోట్లు స్నాక్స్ రూపంలో ఖర్చు పెట్టారని స్వయానా వైసీపీ కార్పొరేటర్లే చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. కొందరేమో రూ.38లక్షలు అంటారు.. మరికొందరు అధికారులేమో రూ.1.50 అంటారు.. మొత్తానికి రూ.3కోట్లు సమోసాల పేరుతో తినేశారని ఆరోపించారు. మరోపక్క 90మందిని కార్పొరేషన్‌లో నియమించుకున్నట్లు తప్పుడు లెక్కలు చూపి వారికి 25 నెలలపాటు జీతాల పేరుతో సొమ్మును దిగమింగారని చెప్పారు. మనుషులే పనిచేయని చోట జీతాలు ఎలా చెల్లించారంటూ ప్రశ్నించారు. కార్పొరేషన్‌లోని ప్రతి అధికారి ఇంట్లో ఇద్దరు మనుషులను పెట్టుకుని వారి సొంత పనులకు వినియోగించుకుని ప్రజల సొమ్ముతో జీతాలు చెల్లించారన్నారు. అదే విధంగా డబుల్ డెక్కర్ బస్సును రూ.2కోట్లు పెట్టి కొనుగోలు చేశారని.. ప్రస్తుతం ఆ బస్సు గోవిందధామం పక్కన పాత వాహనాల మధ్యలో పెట్టేశారన్నారు. ఈ బస్సు కోసం నగరంలోని పచ్చని చెట్లను సైతం నరికేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటిపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వినోద్, సుమన్‌బాబు, కిషోర్, మనోజ్, ఆది, పవన్, సుమంత్, రాజేంద్ర,సిద్ధు, లోకేష్, భాను తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న కిరణ్‌రాయల్



గ్యాలరీలను పరిశీలిస్తున్న అదనపు ఈవో వెంకయ్యచౌదరి

శ్రీవారి మాడవీధుల్లో తనిఖీలు

తిరుమల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తిరుమలలోని శ్రీవారి ఆలయ నాలుగు మాడవీధుల్లోని గ్యాలరీలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదివారం తనిఖీ చేశారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో మాడవీధుల్లో ఉన్న వివిధ ప్రవేశ, నిష్క్రమణ, హారతి పాయింట్ల గురించి తెలుసుకోవడానికి అన్ని గ్యాలరీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.వాహన మండపం నుంచి ప్రారంభమై నాలుగు మాడవీధుల్లోని గ్యాలరీలు,తిరుమలనంబి ఆలయం వద్ద కదిలే వంతెన,గ్యాలరీల వద్ద ప్రవేశ నిష్క్రమణ పాయింట్లు, ఇతర సంబంధిత సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో నందకిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అమరావతికి కలెక్టర్ పయనం

నేడు సీఎం కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థితిగతులపై నివేదన

తిరుపతి(విద్య), ఆగస్టు 4: కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదివారం రాష్ట్ర రాజధాని అమరావతికి బయల్దేరి వెళ్లారు. కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా శాఖల కార్యదర్శులు, మంత్రులతో వెలగపూడిలోని సచివాలయంలో సోమవారం కాన్ఫరెన్స్ జరగనుంది. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వీరితో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తొలిసారిగా ఉన్నతాధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. దీంతో ఈ సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా.. గత ప్రభుత్వ నిర్ణయాలు, తద్వారా ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లు, ఎస్పీలద్వారా సమాచారాన్ని తీసుకుని సమీక్షిస్తారు. ప్రభుత్వ ప్రాధాన్యాలు, లక్ష్యాలను అధికారులకు వివరించి, వాటిని సాధించేందుకు అనుసరించాల్సిన విధి విధానాలపై సూచనలు చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయిన నేపథ్యంలో గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో మన జిల్లాలో వ్యవస్థల తీరు, గత ప్రభుత్వ నిర్ణయాలతో జరిగిన నష్టాలు, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్టు తెలుస్తోంది.

కలెక్టరేట్‌లో నేడు యథావిధిగా పీజీఆర్ఎస్

కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) యథావిధిగా జరుగుతుంది. జనం నుంచి అర్జీలను అధికారులు స్వీకరిస్తారు.



శ్రీనివాస వర్మ, ఆరణిలను సన్మానిస్తున్న నాయకులు

రాష్ట్రాభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి

- కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఆగస్టు 4: రాష్ట్రాభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. శ్రీవారి దర్శనార్థం శనివారం ఆయన తిరుమలకు వచ్చారు. దర్శనానంతరం ఆదివారం ఆయన పుట్టిన రోజు వేడుకలను స్థానిక ప్రైవేటు హోటల్లో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హజరై కేంద్రమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పరుగులు తీయిస్తామని చెప్పారు. అవసరమైన నిధులన్నింటినీ కేంద్రం అందజేస్తుందన్నారు. బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసేవారికి పార్టీ సముచిత స్థానం లభిస్తుందని చెప్పడానికి తానే ఓ ఉదాహరణ అన్నారు. నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, కోలా ఆనంద్, జల్లి మధుసూదన్, చంద్రప్ప, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

87 ప్రైవేటు ల్యాబులకు నోటీసులు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

తిరుపతి(వైద్యం), ఆగస్టు 4: జిల్లాలో నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న 87 ప్రైవేటు ల్యాబులను గుర్తించి, వాటికి నోటీసులు జారీ చేసినట్లు డీఎంహెచ్‌వో శ్రీహరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంశంపై శుక్రవారం ఆంధ్రజ్యోతిలో 'ప్రైవేటు ల్యాబుల దందా' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన డీఎంహెచ్‌వో.. 17 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెండ్రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ల్యాబులను తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్, నిబంధనలు పాటించని 87 ల్యాబులను గుర్తించి, నోటీసులిచ్చారు. వారం రోజుల్లోపు నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ తదితరాలను పూర్తిచేయాలని ఆదేశించారు. అప్పటికీ నిబంధనలు పాటించని ప్రైవేటు ల్యాబులను శాశ్వతంగా మూయించేస్తామని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు.

ఆస్టర్ నారాయణాద్రిలో క్రీడా సమ్మేళనం



కీళ్ల మార్పిడి చేయించుకున్న మహిళకు జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ సునందకుమార్‌రెడ్డి

తిరుచానూరు, ఆగస్టు 4: ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో గత సంవత్సరం మోకాలి మార్పిడి (టీకేఆర్) ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్లకు ఆదివారం ఆస్పత్రి ప్రాంగణంలో క్రీడా సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ సునందకుమార్‌రెడ్డి మాట్లాడుతూ మోకాళ్ల నొప్పితో బాధపడే ప్రతి వ్యక్తికీ సర్జరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. మోకాలి మార్పిడి(టీకేఆర్) ఆపరేషన్ గురించి ప్రజల మధ్య ఉన్న అపోహలను, సందేహాలను తొలగించేందుకే ఈ క్రీడా సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ.. తమ ఆస్పత్రిలో అత్యుత్తమ వైద్య చికిత్స అందించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆపరేషన్ తర్వాత ఎలా ఉన్నామన్న దానిపై రోగులు వివరించారు. ఇక్కడికొచ్చిన వారందరికీ ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, జ్ఞాపికలు అందచేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా వెల్‌నెస్ భవనం..!



అక్కగార్ల కాలనీలో డోర్ లేని వెల్‌నెస్ సెంటర్ భవనం



భవనంలో ఉన్న మద్యం సీసాలు

చంద్రగిరి, ఆగస్టు 4: చంద్రగిరి పంచాయతీలోని అక్కగార్ల కాలనీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిర్మించిన సచివాలయం, వెల్‌నెస్ సెంటర్ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. రూ.21 లక్షలతో వెల్‌నెస్ సెంటర్ భవన నిర్మాణం చేపట్టగా, 90 శాతం పూర్తి అయింది. ఈక్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో సంబంధిత కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులు నిలిపివేశారు. దీంతో భవన నిర్మాణం పూర్తయినా డోర్, గేట్లు నిర్మించలేదు. దీంతో మద్యం బాబులకు, ఆకతాయిలకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దీంతో పరిసరాల్లో ఉన్న కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజూ సాయంత్రం అయితే మద్యం బాబులు, ఆకతాయిలు ఆ భవనంలో మద్యం సేవించి, ఘర్షణ పడుతున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. ఆ ప్రాంతంలో మహిళలు ఒంటరిగా వెళ్లాలన్నా భయాందోళన చెందుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైనే ఎదురుదాడులకు పాల్పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి 90 శాతం నిర్మాణ పనులు పూర్తయిన భవనానికి డోర్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం



కాలువను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు, అధికారులు

భాకరాపేట, ఆగస్టు 4: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు చిన్నగొట్టిగల్లు మండలంలోని తిప్పిరెడ్డిగారిపల్లె, దిగవూరు, చట్టేవారిపాళెం పంచాయతీలలో అధికారులతో కలిసి ఆదివారం వారు మౌలిక వసతులను పరిశీలించారు. మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల సమస్యలను గుర్తించారు. పలు గ్రామాల్లో ఆర్వో ప్లాంట్లు నిర్మించి నిరుపయోగంగా వదిలేశారని, వాటిని ప్రారంభించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్ధారెడ్డి, పీఆర్ ఏఈ రాజాజీ, కార్యదర్శి మదనమోహన, టీడీపీ నాయకులు మల్లిఖార్జునరెడ్డి, రమేశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి చేద్దాం

● మండల మీట్‌లో ఎమ్మెల్యే పులివర్తి నాని



పాకాల, ఆగస్టు 4: పార్టీలు, వర్గాలు, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరగడమే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేద్దామని ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ లోకనాథం అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో అసంపూర్తిగా వున్న భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పాకాల - దామలచెరువు బైపాస్ రోడ్డు నిర్మాణానికి, రైల్వే జంక్షన్ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రాధాన్యత క్రమంలో పనులు ప్రారంభించాలన్నారు. గంజాయి, పక్కరాష్ట్రాల మద్యం విక్రయాల మూలాలను గుర్తించి పోలీసులు, ఎక్సైజ్ శాఖ సమన్వయంతో నియంత్రించాలన్నారు. పాకాలలో ఆర్టీసీ డిపో ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. కె.వడ్డేపల్లె హెల్త్ సబ్ సెంటర్‌లో వసతులు కల్పించాలని, పాకాల - పెనుమూరు మార్గంలో బస్సు సర్వీసులు పెంచాలని సర్పంచ్ వరలక్ష్మి కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ నంగా పద్మజరెడ్డి, ఎంపీడీవో నాగేంద్రబాబు, తహశీల్దార్ నిత్యానందబాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా ద్రౌపదీ కల్యాణం



ద్రౌపదీ కల్యాణం జరిపిస్తున్న నిర్వాహకులు

పాకాల, ఆగస్టు 4: మండలంలోని దామలచెరువు పంచాయతీ మొబ్బినాయనపల్లెలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో భాగంగా ఆదివారం ద్రౌపదీ దేవి సమేత ధర్మరాజు స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మొబ్బినేని రఘుపతి, చైతన్య, పూజిత, కళ్యాణిల ఆధ్వర్యంలో ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించిన పురోహితులు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. మధ్యాహ్నం భాగవతారిణి రెడ్డి కుమారి హరికథా గానం, రాత్రి శ్రీవెంకటేశ్వర కళానాట్య మండలి మల్లికార్జున బృందంచే స్వయంవరం, కళ్యాణం నాటిక ప్రదర్శించారు. పరిసర గ్రామాల ప్రజలు హాజరై ఉత్సవాన్ని తిలకించారు.

ఉచిత ఇసుకను తిరుపతి పరిసరాల్లోనే అందుబాటులోకి తెండి

● అఖిల భారతీయ భవన నిర్మాణ కార్మికుల సంఘం



సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు

మంగళం, ఆగస్టు 4: ఉచిత ఇసుకను తిరుపతి పరిసర ప్రాంతాల్లోనే అందుబాటులోకి తేవాలని అఖిల భారతీయ భవన నిర్మాణ కార్మికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాలముంతల సుబ్బుయాదవ్ కోరారు. ఆదివారం మంగళం పరిధిలోని సప్తగిరికాలనీ పంచాయతీ వెంకటేశ్వరకాలనీలో అఖిల భారతీయ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆరవ కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఇసుకను తిరుపతికి దూరంగా అందుబాటులోకి తెచ్చి, టిప్పర్లతో మాత్రమే తోలుకునేలా అనుమతి ఇవ్వడం వలన సామాన్యులకు భారంగా ఉందన్నారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లోనే ఇసుకను అందుబాటులోకి తెచ్చి, ట్రాక్టర్ల ద్వారా తోలుకునేలా అనుమతి ఇవ్వాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీని కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు. గోపి, మధుసూదన్‌రాజు, చిన్నప్ప, షేక్ ఖాదర్‌వలీ, కృష్ణనాయక్, రఘు, సుధ, లోక, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడు గెలుపు కోసం...

నేడు ప్రజల అభివృద్ధి కోసం పోరాడతా

● ఎమ్మెల్యే నాని

ఎర్రావారిపాళెం, ఆగస్టు 4: ఎన్నికలప్పుడే తాను గెలుపు కోసం.. తరువాత ప్రజల అభివృద్ధి కోసం పోరాడతానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఆదివారం ఎర్రావారిపాళెం వెలుగు కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులందరికీ పార్టీలకతీతంగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా అభివృద్ధిపై సమీక్ష జరిపారు. విద్యుత్ శాఖ ఏఈ జోత్స్నప్రసాద్ మాట్లాడుతూ.. మండలంలో 1155 మంది ఎస్సీ, ఎస్టీలు ఉచిత విద్యుత్ సౌలభ్యం పొందుతున్నారని తెలిపారు. 22 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకు ఇవ్వాల్సి ఉందన్నారు. బోడేవాండ్లపల్లె సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ వలసపల్లె తాగునీటి బోరు సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉస్తికాయల పెంట సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రసూతి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఆగిన పనులు ఎవరు చేసినా తమకు అభ్యంతరం లేదన్నారు. తలకోన కోనేరు అభివృద్ధి, వలసపల్లె, తలకోన ఏరు నుంచి వీఆర్ అగ్రహారానికి రూ.50 లక్షలతో కొత్త సప్లయి ఛానల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేపట్టాలని ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హార్టికల్చర్ పథకాలను అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం మండలంలో 5175 ఎకరాలు డీకేటీలకు శాశ్వత యాజమాన్య హక్కులు ఏ ప్రాతిపదికన కల్పించారో వివరణ ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

సీతారామాంజనేయ ఆలయంలో హుండీ చోరీ



చోరీకి గురైన హుండీ

పాకాల, ఆగస్టు 4: మండలంలోని దామలచెరువులో సీతారామాంజనేయ ఆలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ పగులగొట్టి నగదు చోరీ చేశారు. ఆదివారం ఉదయం గుర్తించిన ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో పలుసార్లు ఆలయంలో చోరీలు జరిగినా సరైన పర్యవేక్షణ, సీసీ కెమెరాల ఏర్పాటు చేయకపోవడంతో వరుస చోరీలు జరుగుతున్నాయని వాపోతున్నారు. హుండీలో రూ.పదివేల వరకు ఉండవచ్చని నిర్వాహకులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యశాస్త్ర ఆవిష్కరణలకు ప్రోత్సాహం

● అమర ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ప్రసాద్ గౌరినేని



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న డాక్టర్ ప్రసాద్ గౌరినేని, డాక్టర్ కరామిషా

రేణిగుంట, ఆగస్టు 4: వైద్య శాస్త్రంలో ఆవిష్కరణలను అమర ఆస్పత్రి ప్రోత్సహిస్తుందని చైర్మన్ డాక్టర్ ప్రసాద్ గౌరినేని అన్నారు. బెలారస్‌కు చెందిన గోమెలు స్టేట్ మెడికల్ యూనివర్శిటీతో అమర ఆస్పత్రి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ గౌరినేని, జీఎస్ఎంయూ డీన్ డాక్టర్ కరామిషా మాట్లాడుతూ జీఎస్ఎంయూ, అమర ఆస్పత్రి వైద్యరంగంలో విద్య, సంస్కృతిక సహకారాన్ని పెంపొందించడానికి ఈ ఒప్పందం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. రెండు సంస్థల మధ్య క్లినికల్, అబ్జర్వర్‌షిప్ శిక్షణ కార్యక్రమాలు, పరిశోధన సహకారాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఒప్పందం చేసుకున్నామని, ఇకపై జీఎస్ఎంయూ విద్యార్థులు అమర ఆస్పత్రిలో క్లినికల్ శిక్షణ పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమరా ఆస్పత్రి సీఈవో వేణుగోపాల నాయుడు, మెడికో అబ్రాడ్ చైర్మన్ రాజారాం, పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా బోగ్ బండారో ఉత్సవం



నృత్యప్రదర్శన చేస్తున్న బంజారా మహిళలు

తిరుపతి రూరల్, ఆగస్టు 4: వేదాంతపురం పంచాయతీల్లో విద్యుత్ నగర్‌లో ఉన్న శ్రీహథీరాం బావాజీ ఆలయంలో బోగ్ బండారో ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. రెండురోజులపాటు నిర్వహించిన ఈ ఉత్సవం ఆదివారంతో ముగిసింది. పలువురు బంజారాలు హాజరై సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకపూజలు, కోలాటాలు, నామకీర్తనలు, నాట్యప్రదర్శన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. మేళతాళాలు, నృత్యప్రదర్శనల నడుమ స్వామివారి ఉత్సవమూర్తిని ఊరేగించారు. ఆలయ ధర్మకర్త భూక్యా శివానాయక్ మాట్లాడుతూ దేశంలోని బంజారాల సహకారంతో నూతనంగా హథీరాం బావాజీ ఆలయ నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. గౌరవాధ్యక్షుడు గుండాల నాయక్, అధ్యక్షుడు చలపతి నాయక్, కోశాధికారి హరిబాబు నాయక్, శివ నాయక్, కుసుమహరి, స్వామాజ్ నాయక్, కిశోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి మాటలను పట్టించుకోకండి

● వైసీపీ కార్యకర్తలకు టీడీపీ నాయకుల హితవు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

చంద్రగిరి, ఆగస్టు 4: వైసీపీ కార్యకర్తలూ తస్మాత్ జాగ్రత్త.. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాటలు పట్టించుకోకుండా నియోజకవర్గంలో శాంతి భద్రతలకు సహకరించాలని టీడీపీ నాయకులు హితవు పలికారు. ఆదివారం చంద్రగిరి టీడీపీ కార్యాలయంలో తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలోనే చెవిరెడ్డి తన అనుకూల పత్రికలో ఎమ్మెల్యే పులివర్తి నానీపై లేనిపోని అసత్య ఆరోపణలు చేయిస్తూ కథనాలు రాయిస్తున్నాడని ఆరోపించారు. ఇక తన హయాంలో నియమించిన అధికారులకే ఇపుడు ఆయన నోటీసులు పంపడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో రూ.900 కోట్లతో చేశామని చెబుతున్న అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో అధికారుల బదిలీలు న్యాయబద్ధంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. టీడీపీ చంద్రగిరి మండలాధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, సబ్‌రిజిస్ట్రార్ ఇలా.. ప్రతి కార్యాలయం నుంచి చెవిరెడ్డి వసూళ్లకు దిగలేదా అని ప్రశ్నించారు. టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు గౌస్‌బాషా మాట్లాడుతూ.. చెవిరెడ్డి చేసిన తప్పులను ఎత్తిచూపకుండా ఉండేందుకే అధికారులకు నోటీసులు పంపారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్, నాయకులు బాలకృష్ణమూర్తి, తెలుగు యువత మండలాధ్యక్షుడు రాజులగారి వినోద్, నాయకులు సక్కూరి ధనంజయరెడ్డి, వీరబ్రహ్మం, శంకర్, లోకనాథం, ఓంకార్ పాల్గొన్నారు.

చంద్రగిరి తహసీల్దార్‌గా శివరామసుబ్బయ్య



చంద్రగిరి, ఆగస్టు 4: చంద్రగిరి తహసీల్దార్‌గా శివరామసుబ్బయ్య ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మారుతి అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లడంతో తొట్టంబేడు మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న శివరామసుబ్బయ్య బదిలీపై చంద్రగిరికి వచ్చారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా ఉన్న అమృత నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలోని డీటీ అమృత, సీఎస్‌డీటీ యుగంధర్, ఏఎస్వో స్వర్ణలత, సర్వేయర్ పురుషోత్తంరెడ్డి, వీఆర్వోలు, సిబ్బంది శివరామసుబ్బయ్యకు పుష్పగుచ్ఛం అందజేసి, ఆహ్వానం పలికారు.

పూర్వ విద్యార్థుల కలయిక



రామచంద్రాపురం, ఆగస్టు 4: కేకేవీపురం ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 18 ఏళ్ల తరువాత ఆదివారం కలుసుకున్నారు. పాఠశాలలో ఆనాడు చేసిన అల్లరిని నెమరు వేసుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తోటి సహచరులు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవాలని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం చేయాలని నిర్ణయించారు. అనంతరం తమ గురువులను సన్మానించారు. హెచ్‌ఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరమ్మ సేవలో ఎమ్మెల్యే నాని



ఎర్రావారిపాళెం, ఆగస్టు 4: మండలంలోని ఉదయమాణిక్యం పంచాయతీ తొగటపల్లెలో వెలసిన చౌడేశ్వరమ్మకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదివారం పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేకపూజలు చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారిగా గ్రామానికి రావడంతో గ్రామస్తులు నానీకి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. తమ కులదైవం చౌడేశ్వరమ్మకు నిర్వహించిన ఉత్సవంలో ఎమ్మెల్యే నాని పాల్గొనడం సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ, కార్యదర్శి మహేష్ నాయుడు, కోళ్ల ప్రసాద్ నాయుడు, జిల్లా కార్యాదర్శి మధుసూదన్, నాయకులు సుధాకర్ నాయక్, ఈడిగ సంఘం నాయకులు వెంకీ, రెడ్డి శేఖర్, సోమశేఖర్, రామ్మోహన్ రెడ్డి, శివరాం రెడ్డి, కొమ్మాక లక్ష్మిదేవి, చిట్టిబాబు నాయుడు, శిరివేలు రఘునాథ, టీడీపీ యూత్ నిరంజన్‌రాయల్, చిన్నప రెడ్డి, వెంకట్రామణా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, జనసేన నాయకుడు కల్పా రవి, దేశిరెడ్డి గోపి, బెంగళూరి రాజకుమారి, కేశవుల నాయుడు, ధనపాల్, రాజు, సురేంద్రబాబు, సుబ్రమణ్యం,తదితరులు పాల్గొన్నారు.

యాదవ భవన నిర్మాణానికి రూ.5లక్షల విరాళం

● ప్రకటించిన మంత్రి పార్థసారథి

తిరుపతి అర్బన్, ఆగస్టు 4: తిరుపతిలో యాదవ భవన నిర్మాణానికి రూ. 5లక్షలు విరాళంగా అందజేయనున్నట్లు మంత్రి పార్థసారథి ప్రకటించారు. ఆదివారం ఆయన చింతలచేనులో నిర్మిస్తున్న యాదవ భవనాన్ని సందర్శించారు. భవన నిర్మాణంపై జిల్లా అధ్యక్షుడు నరసింహయాదవ్‌ను అడిగితెలుసుకున్నారు. భవన నమూనా బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. యాదవుల ఉన్నతికి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. పేదవాళ్లకు ఇళ్లునిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు ఆర్‌ఆర్‌యాదవ్ ఆధ్వర్యంలో లీలామహల్ నుంచి 200మంది బైక్‌ర్యాలీతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.



యాదవ భవన్ బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి, తదితరులు

ఆర్‌సీపురం తహసీల్దారుగా వెంకటరమణ



వెంకటరమణకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

రామచంద్రాపురం, ఆగస్టు 4: మండల తహసీల్దారుగా కె.వెంకటరమణ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో డీటీ సునీతారాణి, సర్వేయర్ హేమకుమార్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ,ఆర్ఐ కృష్ణమ్మ, వీఆర్వోలు విజయభాస్కర్‌రెడ్డి, ప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.

పాకాల తహశీల్దార్‌గా నిత్యానందబాబు



నిత్యానందబాబుకు స్వాగతం పలుకున్న సిబ్బంది

పాకాల, ఆగస్టు 4: పాకాల తహశీల్దార్‌గా జె.నిత్యానందబాబు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. కుప్పంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతిపై కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన పాకాల తహశీల్దార్‌గా బదిలీపై వచ్చారు. డిప్యూటీ తహశీల్దార్ ఎం.మోహన్‌బాబు, డిప్యూటీ తహశీల్దార్ రీసర్వే పరదేశి, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్‌ఏలు ఆయనకు స్వాగతం పలికారు.

శాస్త్రోక్తంగా ప్రత్యంగిరా, భద్రకాళి హోమం



ప్రత్యేక అలంకారంలో మరకత శక్తి కాళి అమ్మవారు

రామచంద్రాపురం, ఆగస్టు 4: మండలంలోని శ్రీశక్తిపీఠంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యంగిరా, భద్రకాళి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా మరకత శక్తి కాళి అమ్మవారికి తిరుమంజనం నిర్వహించి, ప్రత్యేక అలంకారం చేపట్టారు. ఉదయం 9 గంటలకు పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యంగిరా, భద్రకాళి హోమం ప్రారంభించగా.. 12గంటలకు కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతి, శక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతి పూర్ణాహుతితో హోమం ముగించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం అమ్మవారి ఊంజల్‌సేవ జరిగింది.

ఆటో బోల్తా: ఐదుగురికి గాయాలు



ఎర్రావారిపాళెం, ఆగస్టు 4: తలకోన వెళ్లి తిరిగి వస్తుండగా ఆటో బోల్తా పడిన సంఘటనలో ఐదుగురు గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా పీలేరు మండలం, పుట్టావాండ్లపల్లెకు చెందిన గిరిధర్ (22), రాణా వడ్డిపల్లెకు చెందిన వెంకటేశ్ (33), సోమల హరిజనవాడకు చెందిన నరేంద్ర (22), ఆదికేశవులు (ఆటో ఓనర్), బోడుంపల్లెకు చెందిన పుట్టా రాజేంద్రలు మిత్రులు. ఆదివారం తలకోన విహార యాత్రకు వెళ్లిన వీరు సాయంత్రం తిరిగి వస్తుండగా.. తలకోన రెండో మలుపు వద్ద ఆటో ప్రమాదానికి గురి కావడంతో గాయపడ్డారు. వీరిని ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు.

గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా 'అలిపిరి'

● రెచ్చిపోతున్న అల్లరిమూకలు ● మత్తుకు బానిసలవుతున్న యువత, యాచకులు
● పెరిగిపోతున్న దౌర్జన్యాలు ● ఏడాది కాలంలో 18 ఘటనలు

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 4: తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం.. శ్రీవారి పాదపద్మాల చెంత గోవింద నామస్మరణలతో పులకించాల్సిన అలిపిరి లింక్ బస్టాండుతోపాటు గరుడ విగ్రహం, రుయా, వివేకానంద సర్కిళ్ల ప్రాంతాలు గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లకు అడ్డాగా మారాయి. మత్తులో అల్లరిమూకలు రెచ్చిపోతున్నాయి. మరోవైపు యువత, యాచకులు కూడా మత్తుకు బానిసలవుతున్నారు. ఇటీవల గంజాయి మత్తులో ఓ యాచకుడు కర్నాటకకు చెందిన యాత్రికుడి వద్దకెళ్లి డబ్బులు అడిగాడు. అతను లేవని చెప్పడంతో దుర్భాషలాడాడు. ఈ క్రమంలో యాత్రికుడి వద్ద ఉన్న కూలింగ్ గ్లాస్, వాటర్ బాటిల్‌ను యాచకుడు లాక్కొని వెళ్లిపోయాడు. పది రోజుల కిందట కపిలతీర్థం, గరుడ సర్కిల్‌కు వెళ్లే రోడ్డులో ప్లాట్‌ఫారంపై క్లాస్‌గా కనిపిస్తున్న ఒక 45 సంవత్సరాల వ్యక్తి అక్కడ కారు ఆపి భోజనం చేస్తున్న భక్తుల వద్దకు వెళ్లి బెదిరించిన ఘటన జరిగింది. ఇలాంటివి ఏడాది కాలంగా అలిపిరి అడ్డాగా 18వరకు జరిగాయి. ప్రధానంగా రుయాకు ఎదురుగా పాడుపడుతున్న టూరిజం భవనమైతే గంజాయి బ్యాచ్‌లకు ఆవాసంగా మారిందని స్థానికులు అంటున్నారు. మరోవైపు ఇక్కడ టీటీడీ ఖాళీ స్థలాలు, అటవీ ప్రాంతం, ఆస్పత్రులు ఉండడంతో స్థానిక యువత, యాచకులతోపాటు అల్లరిమూకలు ఇక్కడకు వచ్చి మత్తు పదార్థాలు సేవిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇంత జరుగుతున్నా.. ఇటు పోలీసులు, అటు టీటీడీ విజిలెన్సు సిబ్బంది పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఇకనైనా ప్రత్యేక నిఘా పెట్టాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో 12మందికి గాయాలు



నాగలాపురం, ఆగస్టు 4: నాగలాపురం మండలం తిరుపతి - చెన్నై జాతీయ రహదారిపై మలిమేలు కండిగ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... తమిళనాడు తిరు వళ్లూరు జిల్లా పళ్లిపట్టు సమీపంలోని అమ్మయార్ కుప్పానికి చెందిన కొంతమంది బొలేరో వాహనంలో తమిళనాడులోని పెరియపాళెంలో ఉన్న అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో మలిమేలు కండ్రిగ వద్ద రోడ్డు పక్కన ఆగివున్న ఐషర్ వాహనాన్ని బొలేరో ఢీకొంది. ఈ ప్రమాదంలో బొలేరోలో ప్రయాణిస్తున్న 12మందికి తీవ్ర గాయాలయ్యాయి. నాగలాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనాల్లో నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన భీమారెడ్డి (60) చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్థివ శివలింగాలకు ప్రత్యేక పూజలు




తిరుపతి అర్బన్, ఆగస్టు 4: స్థానిక తిరుమల బైపాస్ రోడ్డులోని శ్రీవారి సన్నిధిలో పార్థివ శివలింగాలకు మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీలో నవంబరు 4నుంచి 11వరకు సద్గురు సామవేదం షణ్ముఖశర్మ పలు క్రతువులు నిర్వహించనున్న నేపథ్యంలో తిరుపతికి చెందిన సేవా కుటుంబ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాదాపు రెండు లక్షల పార్థివ శివలింగాలను తయారు చేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ ఆదివారం ఉదయం శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కాశీకి తరలింపు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు మాజీ సభ్యులు ముఁరంశెట్టి రాములు, ట్రస్టు ప్రతినిధులు మద్దుల సరళరాజ్‌కుమార్, శ్రీదేవి, సాయి, చందు, రాజమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

యామినీ కృష్ణమూర్తికి ఘననివాళి



తిరుపతి(కల్చరల్), ఆగస్టు 4: కొత్త ఢిల్లీలో కన్నుమూసిన ప్రముఖ నర్తకి, పద్మభూషణ్ గ్రహీత యామినీ కృష్ణమూర్తికి తిరుపతికి చెందిన రాయలసీమ రంగస్థలి సభ్యులు ఆదివారం నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షుడు గుండాలగోపినాథ్ రెడ్డి, తదితరులు యామినీ కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేశారు. ఆమె ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లిలో జన్మించి అంతర్జాతీయంగా గొప్ప నాట్యకళాకారిణిగా పేరుపొందడం గర్వకారణమన్నారు. టీటీడీ ఆస్థాన నర్తకిగా కూడా గతంలో పనిచేసిన యామిని కృష్ణమూర్తి మృతి కళారంగానికి తీరని లోటు అని పలువురు శ్లాఘించారు.

అమావాస్య పూజలకు క్యూ



దుకాణాల వద్ద బారులు తీరిన జనం

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 4: స్థానిక నాలుగు కాళ్లమండపం వద్ద చిన్న పిల్లలకు మంత్రించే దుకాణాల వద్ద ఆషాఢ అమావాస్య సందర్భంగా ఆదివారం తీవ్ర రద్దీ నెలకొంది. ఈ అమావాస్యను జ్యోతిర్భీమేశ్వర అమావాస్య అనికూడా పిలుస్తారు. విశేషంగా భావించేఅమావాస్య కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.

హౌసింగ్‌లో అవినీతి నిగ్గు తేల్చాలి



మంత్రి పార్థసారథికి వినతి పత్రం అందజేస్తున్న పులుగోరు మురళి,శరత్

తిరుపతి (నేరవిభాగం), ఆగస్టు 4: గత వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన హౌసింగ్ కుంభకోణంపై విచారణ జరపాలని తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి గుత్తా శరత్ కలసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి పార్థసారథిని ఆదివారం అలిపిరి వద్ద టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులుగోరు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గుత్తా శరత్ మంత్రిని కలసి శాలువా కప్పి వినతి పత్రం అందచేశారు. పులుగోరు మురళీకృష్ణారెడ్డి, గుత్తా శరత్‌లు మాట్లాడుతూ జిల్లాలో జగనన్న కాలనీల్లో భారీ ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఇందులో కొందరు ప్రజా ప్రతినిధుల పాత్ర ఉందన్నారు. నామినేటెడ్ పదవుల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యువతపై నమోదైన కేసులు రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు శరత్ చెప్పారు.

తక్షణమే బీసీ కులగణన

● బీసీ విద్యార్థి నేత వినతి



పల్లా శ్రీనివాసరావుకు వినతి ఇస్తున్న నాగేశ్వరరావు

తిరుపతిరూరల్, ఆగస్టు4: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర బీసీ కులగణన చేపట్టాలని ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విజయవాడలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆయన ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి వినతి సమర్పించారు. బీసీ హాస్టల్స్‌కి శాశ్వత భవన నిర్మాణాలు, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సుల బీసీ విద్యార్థులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఉపకార వేతనాలు, స్టైఫండ్ పెంపు, ప్రభుత్వ ఉద్యోగాలలో(ఔట్‌సోర్సింగ్, టైమ్‌స్కేల్, కాంట్రాక్ట్) రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, నామినేటెడ్ పోస్టుల్లో సామాజిక న్యాయం తదితర అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించినట్లు ఆయన తెలిపారు.

అలిపిరిలో పోలీసుల కార్డన్ సెర్చ్



తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 4: అలిపిరి స్టేషన్ పరిధిలో ఆదివారం డీఎస్పీ రవిమనోహరాచ్చారి ఆధ్వర్యంలో సీఐలు జయనాయక్, మహేశ్వర రెడ్డి, ఎస్ఐలు రాజశేఖర్, రామస్వామి, పురుషోత్తమ రెడ్డి, బాలకృష్ణలు, సిబ్బంది నాకాబందీ నిర్వహించారు. అయ్యప్పకాలనీ, శివజ్యోతి నగర్, సత్యనారాయణపురం ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేశారు. అనుమానిత ఇళ్లను కూడా పరిశీలించారు. బయట వ్యక్తులు బాడుగకు తీసుకుని నేరాలకు పాల్పడుతున్నారని భావిస్తే తక్షణం సమాచారం ఇవ్వాలని డీఎస్పీ కోరారు. నాలుగు ఆటోలు, 31 మోటారు సైకిళ్లను తనిఖీ చేశారు.పత్రాలు, నంబరు ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు.

గాండ్ల తెలికుల సంఘం కార్యవర్గం ప్రమాణం



తిరుపతి (జీవకోన), ఆగస్టు 4: అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా మరింతగా అభివృద్ధి చెందాలని ఎస్వీయూ వైస్ చాన్సలర్ చిప్పాడ అప్పారావు ఆకాంక్షించారు. ఆదివారం జీవకోనలోని వీహెచ్‌కే ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఐక్యత, సంక్షేమంపై దృష్టి సారించాలని హక్కులను సాధించుకోవాలన్నారు. జిల్లా కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసింది. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్కాట్ హేమాద్రిరెడ్డి, రమేష్, నాగేశం, లక్ష్మీపతి, జిల్లా అధ్యక్షులు రామిశెట్టి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజేటి బాలకృష్ణ, ఈశ్వరయ్య, రెడ్డయ్య, సుధీర్, కామేశ్వరప్రసాద్, శేఖర్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 4: అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అలిపిరి ఇన్‌చార్జి సీఐ జయనాయక్ కథనం మేరకు.. కాంచీపురానికి చెందిన సంపత్‌కుమార్(50) సెకండ్ హ్యాండ్ వాహనాలను కొనుగోలు చేసి విక్రయించేవాడు. ఈనేపథ్యంలో ఈనెల 2న అలిపిరి పోలీసు స్టేషన్ పరిధిలోని లాడ్జిలో రూము అద్దెకు తీసుకున్నాడు. రెండు రోజులుగా అతను బయటకు రాకపోవడంతో లాడ్జి సిబ్బంది తలుపులు పగులకొట్టి చూశారు. గదిలో మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారమిచ్చారు. వారు మృతదేహాన్ని రుయాకు తరలించారు. మృతుని బంధువులకు సమాచారం అందించారు. అప్పుల పాలు కావడంతో జీవితంపై విరక్తి చెంది విషం తాగి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

మంత్రి పార్థసారథికి సన్మానం




తిరుపతి (జీవకోన), ఆగస్టు 4:తిరుపతి పర్యటనకు ఆదివారం వచ్చిన రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పార్థసారథిని జీవకోనకు చెందిన టీడీపీ నేతలు గోళ్ల మధుసూదన్‌నాయుడు, సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్పొరేటర్ అన్నా అనిత పాల్గొన్నారు.

అర్బన్ తహసీల్దార్‌గా భాగ్యలక్ష్మి బాధ్యతల స్వీకరణ



తిరుపతి అర్బన్, ఆగస్టు 4: అర్బన్ తహసీల్దార్‌గా కేపీ భాగ్యలక్ష్మి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు అధికారులు స్వాగతం పలికారు. అర్బన్ తహసీల్దార్‌గా నియమితులైన భాగ్యలక్ష్మి తొలి మహిళా అధికారి కావడం విశేషం. ఆమె ఇప్పటివరకు అనంతపురం జిల్లా ఎర్రావారిపాళెం, తిరుపతిరూరల్, పాకాల, ఎన్నికల ముందు కడప జిల్లాలో పనిచేశారు.

అఖిలభారత యువజన మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా శంకర్‌యాదవ్



నియమాక పత్రాన్ని అందుకుంటున్న శంకర్‌యాదవ్

తిరుపతి అర్బన్, ఆగస్టు 4: ఆలిండియా యువజన మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా తిరుపతికి చెందిన శంకర్‌యాదవ్ నియమితులయ్యారు. ఆదివారం న్యూఢిల్లీలో సంఘం జాతీయ మహాసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభాతర మహాసభ సంఘం జాతీయ అధ్యక్షులు మహేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు అన్నా రామచంద్రయాదవ్, ప్రధాన కార్యదర్శి నత్తు నరేంద్రయాదవ్, రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు చేతులు మీదుగా శంకర్‌యాదవ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకముంచి ఈ పదవిని అప్పగించిన పెద్దలకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లలకు పెద్దశిక్ష అమానవీయం : సీపీఎం

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 4: రేణిగుంట ఫ్లైఓవర్ సమీపంలోని వేంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూలులో శనివారం చిన్న పిల్లలను శిక్షించే క్రమంలో ఎండలో గంటల తరబడి మోకాళ్ల మీద నిలబెట్టడం చట్టరీత్యా నేరమని సీపీఎం నాయకులు కందారపు మురళి పేర్కొన్నారు. ఈ సంఘటనపై జిల్లా అధికారులకు ఫొటోలు, వీడియోలు పంపినట్లు చెప్పారు. విచారణ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

లండన్‌లోని ప్రతిష్ఠాత్మక కార్డిఫ్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీ నుంచి తిరుచానూరుకు చెందిన రావెళ్ల ధనుష్ ఎంఎస్సీ ప్రాజెక్ట్ మేనేజిమెంట్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ఈ మేరకు ఆయన తండ్రి బుజ్జినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.









కేక్ కట్‌చేస్తున్న ఎన్‌డీఏ కూటమి నాయకులు - ఫ్రెండ్‌షిప్‌డే వేడుకల్లో చెర్లోపల్లె జెడ్పీహెచ్ఎస్, ఎస్వీజేఎన్ఎం పూర్వ విద్యార్థులు

ఆనాటి ఆ స్నేహమానందమాయె..

తిరుపతి అర్బన్, ఆగస్టు 4: స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు(1983-84) ఆదివారం కలుసుకున్నారు. 40ఏళ్ల నాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కందారపు మురళి, ప్రధాన కార్యదర్శి కేఎల్‌వర్మ, పగడాల అర్జున్, ట్రెక్కింగ్ బాలు, ఆర్ఆర్‌శ్రీనివాస్, శ్రీనివాసులు, సురేంద్ర, ముని, డాక్టర్ రామ్‌కుమార్, డాక్టర్ కిషోర్, డాక్టర్ శ్రీనివాసులు, ప్రొఫెసర్ రమేష్, షఫీ, అలీఖాన్, సుబ్రహ్మణ్యం, మన్నేపల్లి బాలకృష్ణ, సురేంద్ర, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లె జెడ్పీ హైస్కూల్‌లో 1985-86 బ్యాచ్‌కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం సీ గొల్లపల్లెలో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వవిద్యార్థి జి.కోటేశ్వరనాయుడు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో జానకిరామిరెడ్డి, కె.సురేంద్రనాయుడు, ఉమామహేశ్వర రెడ్డి, మునికృష్ణారెడ్డి, మునీశ్వరరెడ్డి, వి.జ్యోతి, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

మిత్రుడి వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

తిరుపతి (విద్య): స్థానిక ఎస్వీజేఎన్ఎం పూర్వ విద్యార్థులు ఆదివారం ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలను జరుపుకొన్నారు. 1984-85 బ్యాచ్ విద్యార్థులు పాఠశాలలో కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందం పంచుకున్నారు. మిత్రుడి వైద్య ఖర్చులకు రూ.90 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్వీయూ మణి, పూజారి రత్నప్రభాకర్, టీటీడీ నవమణి, ముల్లంగి రామకృష్ణ, బాలసుబ్రహ్మణ్యం, బాలభాస్కర్, మోహన్, శ్రీహరి, శ్రీను పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న కేఎల్ వర్మ, పూర్వవిద్యార్థులు

కూటమి నాయకుల సంబరాలు

తిరుపతి(ఉపాధ్యాయనగర్): పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఎన్‌డీఏ కూటమి నాయకులు ఆదివారం కేక్ కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, జనసేన నాయకులు జంగంశెట్టి మునిసుబ్రహ్మణ్యం, సురేందర్‌రాజు, సురేష్‌రాయల్, సుబ్రహ్మణ్యంరెడ్డి, కేఎన్ రాజా, కృష్ణారావు, గంగయ్య పాల్గొన్నారు.

అత్యవసర విభాగంలోనూ అవస్థలే..

ట్రయేజ్ విలీనంతో పెరిగిన రద్దీ ● రోగుల సంఖ్యకు దీటుగా పెరగని పడకలు ● రుయాలో ఉక్కిరిబిక్కిరవుతున్న రోగులు, వైద్యులు





అత్యవసర విభాగంలో ఒకే బెడ్డుపై ఇద్దరు ముగ్గురు - రోగులు, సహాయకులతో కిటికిటలాడుతున్న అత్యవసర విభాగం

తిరుపతి(వైద్యం), ఆగస్టు 4 : రుయాస్పత్రిలో కీలక అత్యవసర విభాగంలోనూ రోగులకు అవస్థలు తప్పడంలేదు. ఆరోగ్య పరిస్థితి అత్యంత ఇబ్బందికరంగా ఉంటేనే ఈ విభాగానికి రోగులను రిఫర్ చేస్తారు. అలాంటి విభాగంలోనూ నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇటీవల ట్రయేజ్‌ను అత్యవసర విభాగంలో కలిపేయడంతో అత్యవసర విభాగానికి రోగుల తాకిడి పెరిగింది. పడకలు ఏమాత్రం చాలడంలేదు. ఒకే బెడ్డు మీద ఇద్దరు ముగురిని కూడా ఉంచుతున్నారు. అత్యవసర వైద్యం కోసం రోజుకు సుమారు 300 మందికి పైగా రోగులు ఇక్కడికి వస్తుంటారు. వారిని మొదట ట్రయేజ్‌కు తీసుకువెళ్లి అత్యవసర వైద్యం అందించాక అత్యవసర విభాగానికి తీసుకువస్తారు. అక్కడ కోలుకున్న తరువాత వార్డుకు తీసుకువెళతారు. కానీ ట్రయేజ్‌ను అత్యవసర విభాగంలో కలిపేయడంతో పగలూ రాత్రి వార్డు రోగులతో కిటికిటలాడుతుంది. దీనికితోడు అత్యవసర విభాగంలో ఏసీలు పనిచేయడంలేదు. ఫ్యాన్లు అంతంతమాత్రంగా పనిచేస్తున్నాయి. రోగులు, వైద్యులు, సిబ్బంది ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రోగుల సంఖ్య పెరగడం, సిబ్బంది సంఖ్య తక్కువగా ఉండటంతో వైద్యసేవలు అందించడం కష్టతరంగా మారుతోంది. పారిశుద్ధ్యం తీరుపైనా పెదవి విరుపే. వార్డులో అడుగుపెట్టగానే దుర్వాసన వెదజల్లుతోంది. ఒక్క నిమిషం కూడా నిలబడలేని పరిస్థితి ఎదురవుతోంది. రుయా ఉన్నతాధికారులు శ్రద్ధ తీసుకుని అత్యవసర విభాగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ప్రైవేట్ అంబులెన్స్‌ల అక్రమాలు అరికట్టండి

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఆగస్టు 4: తిరుపతిలోని ఆసుపత్రుల వద్ద ప్రైవేట్ అంబులెన్స్‌ల అక్రమాలను అరికట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌కు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఆదివారం మంత్రిని కలిసిన ఆయన ఆ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తిరుపతి పెద్ద వైద్య కేంద్రం కావడంతో పొరుగు జిల్లాల నుంచి వేలాది మంది రోగులు తిరుపతికి వస్తుంటారన్నారు. మృతదేహాలను స్వస్థలాలకు తీసుకెళ్లేందుకు గతంలో టీడీపీ ప్రభుత్వం మహా ప్రస్థానం పేరిట వాహనాలను ఏర్పాటుచేసిందన్నారు. ఐదేళ్లుగా మహా ప్రస్థానం డ్రైవర్లు మృతుల కుటుంబీకుల నుంచి డబ్బు గుంజుతున్నారన్నారు. రుయా, స్విమ్స్, మెటర్నిటీ, చిన్నపిల్లల ఆసుపత్రుల వద్ద అంబులెన్స్ డ్రైవర్లు రింగ్‌గా ఏర్పడి అడిగినంత ఇస్తేగాని అంబులెన్స్ సేవలు అందించడం లేదన్నారు. వీరి ఆగడాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న సామంచి

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.76 కోట్లు

తిరుమల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.76 కోట్లు లభించింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శనివారం లెక్కించి, ఆదివారం ఉదయం ప్రకటించింది. శనివారం 75,140 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 28,256 మంది తలనీలాలు సమర్పించారు.

భగవంతుని దగ్గరకు చేర్చేది భక్తిపథం

● స్వామి శశికాంతానంద



తిరుపతి(కల్చరల్) ఆగస్టు 4: భక్తిమార్గంలో పయనించేవారు భగవంతునికి దగ్గరగా ఉంటారని రాజమహేంద్రవరం రామకృష్ణ ఆశ్రమం స్వామి శశికాంతానంద అన్నారు. వినాయక నగర్‌లోని రామకృష్ణ ఆశ్రమం వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఉత్తమ శిష్యుడు మోక్షం పొందుతాడన్నారు. భగవంతుడు ఇచ్చిన పనిని పూర్తిచేసేవాడు ఆదర్శ భక్తుడవుతాడన్నారు. శాస్త్రంలో పేర్కొన్న విధంగా గురువు చెప్పినవి ఆచరించేవాడు ఉత్తమ భక్తుడన్నారు. ఆత్మ భగవంతుని చేరుకోవడానికి గురువు సాధనంగా ఉపకరిస్తారని తెలిపారు. అనంతరం స్వామి సుకృతానంద (తిరుపతి, రామకృష్ణ మఠం), స్వామి సన్నివాసానంద (రామకృష్ణమఠం-కడప), స్వామి సత్యస్థానంద (రామకృష్ణ మఠం-తిరుపతి), ఆచార్య వీవీ.రెడ్డి, పి. భాస్కరరావు (తమిళనాడు)లు ప్రసంగించారు. తొలుత ధ్యానంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం జరిగింది. మధ్యాహ్నం మాస్టర్ గోపి బృందం భజన చేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో స్వామి సత్యస్థానంద, జయచంద్రారెడ్డి, జీఎస్ ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన కరుమారియమ్మ జాతర ఉత్సవాలు



పూజల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు

తిరుపతి అర్బన్, ఆగస్టు 4: కరుమారియమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అగ్నిగుండంతో ముగిశాయి. ఆదివారం రాత్రి ఈ వేడుకలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వెంకన్న సేవలో ప్రముఖులు



మంత్రి శ్రీనివాస్

తిరుమల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డుప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం మంత్రి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలందరూ ఎన్డీయే కూటమిని గెలిపించారన్నారు.

ఎట్టకేలకు అండర్ బ్రిడ్జి పనుల ప్రారంభం



పద్మావతి ఫ్లోర్ మిల్లు రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి పనులు

తిరుపతి(సెంట్రల్),ఆగస్టు4: తిరుపతి-రేణిగుంట మార్గంలో చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను అధికారులు ఎట్టకేలకు ప్రారంభించారు. ఈమార్గంలో నాలుగేళ్ల క్రితమే రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్లు మూసేసి అండర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆర్‌సీ గేటు వద్ద నగరపాలక సంస్థ, రైల్వే సంయుక్తంగా అండర్ బ్రిడ్జి నిర్మించాయి. అదే సమయంలో తిరుపతి-రేణిగుంట రైలు మార్గంలో హీరో హోండాఎదుట, పద్మావతి ఫ్లోర్ మిల్లు వద్ద రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్లు మూసేసి రూ.16 కోట్లతో అండర్ బ్రిడ్జిలను నిర్మించాలని నిర్ణయించారు. ఎన్నికల ముందు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించలేదు. ఎన్నికలు ముగిసినా పనులు ప్రారంభించలేదు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో పద్మావతి ఫ్లోర్‌మిల్లు వద్ద ఉత్తరం వైపు బ్రిడ్జి పనులను తాజాగా ప్రారంభించారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదాయపన్ను నుంచి మినహాయించండి

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు ఆపస్ వినతి



కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఆపస్ నాయకులు

తిరుపతి(విద్య), ఆగస్టు 4: ఉపాధ్యాయులను ఆదాయపన్ను నుంచి వినహాయించాలని ఆపస్ నేతలు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను కోరారు. ఆదివారం తిరుపతిలో ఆయనను ఆపస్ నేతలు బాలాజీ, సాంబిరెడ్డి, దేవరాజులు కలిసి ఈ మేరకు విజ్ఞాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. మాతృభాషలో ప్రాథమిక విద్యాబోధన సాగేలా చూడాలని, ఏకీకృత సర్వీసు రూల్స్ అమలులో ఉన్న ఇబ్బందులను తొలగించి అన్ని కేడర్ల ప్రమోషన్లకు మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ జీడీపీలో 10 శాతం, రాష్ట్ర ప్రభుత్వ జీడీపీలో 30 శాతం విద్యపై ఖర్చు చేసేందుకు కృషి చేయాలని ఆయనను కోరారు. ఆపస్ నాయకులు దాము, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ డిప్యూటీఈవోగా వెంకటేశ్వరరావు

తిరుమల, ఆగస్టు 4 (ఆంధ్ర జ్యోతి): గుంటూరు మెప్మా ఎండీగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వరరావు టీటీడీ డిప్యూటీ ఈవోగా నియమితులయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన క్రమంలో టీటీడీలో భారీగా బదిలీలు జరుగుతున్న విషయం తెలిసిందే. డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న వెంకటేశ్వరరావును టీటీడీ డిప్యూటీఈవోగా నియమిస్తూ ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్ మిశ్రా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9160195583, 9703618708 9703618705, 9703618710 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, SHAIK NASEEB JAN W/o SHAIK EMDAD BASHA, residing at D.No.2-257 1-1, Society Colony, Madanapalli, P&M, Annamayya Dist, AP, do hereby declare that my husband's name was changed from SHAIK EMADAD BASHA (Old Name) to SHAIK EMDAD BASHA (New Name). Henceforth, my husband's name shall be called as SHAIK EMDAD BASHA (New Name).
AJT - 187282

CHANGE OF NAME
I, VARSHINI KALUVAKOLLU W/o Chenchaiah Rangineni (Old Name) R/o 1-47, Mannavaram, Srikalahasti Mandal, Tirupati Dist, AP-517620 have changed my spouse name from Chenchaiah Rangineni to RANGINENI VENKAMANAIDU CHENCHAIAH (New Name)
AJT - 4165

CHANGE OF NAME
I, Rangineni Venkamanaidu Chenchaiah. R/o 1-47, Mannavaram, Srikalahasti Mandal, Tirupati Dist, AP-517620 have Chenged my spouse name from Varshini Rangineni (Old Name) to Varshini Kaluvakollu (New Name)
AJT - 4164

PLOT FOR SALE
రంగంపేటలోని మోహన్ బాబు యూనివర్శిటీ ఎదురుగా గల Dollars 15లో తుడా అప్రూవల్ కలిగిన వెంచర్‌లో East Face కలిగిన ప్లాటు అమ్మబడును. సంప్ర. : 9866166111
AJT - 4154

బంగారం కొనబడును
ఏ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, పిక్కింగ్ చేయబడును.(రిజిస్టర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 189294

WANTED
తిరుపతి నేతాజి రోడ్డు నందు వి.ఆర్.లాడ్జి నందు పనిచేయుటకు రూమ్ బాయ్ కావలెను. తిరుపతి దగ్గరలోని వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్ : 96185 04050, 96185 04050
AJT - 154844

CHANGE OF NAME
I, Nadakuditi Sri Sai Indeevar (Old Name), R/o: 1-9-1114, F No 401, Shobha Pavani Arcade, Vidhya Nagar, Hyderabad Dt, Telangana. Do here by declared I have changed my name as NADAKUDITI SAI INDEEVAR (New Name) S/o Nadakuditi Ravi Kishore
AJT - 4163

CHANGE OF NAME
I, Nagisetty Raddaiah (Old Name), R/o: 1/231, Balija Street, Utukur, Rajampet, Annamayya Dt, A.P. Do here by declared I have changed my name as NAGISETTY REDDAIAH (New Name) S/o Nagisetty Pitchaiah
AJT - 4161

CHANGE OF NAME
I, Patan Mabubhasha (Old Name), R/o: 14/478-1, Near Railway Station, Kamalapuram, Ysr Dt, A.P. Do here by declared I have changed my name as PATAN MAHABOOB BASHA (New Name) S/o Patan Adam Khan
AJT - 4162

TOLET
తిరుపతి రెడ్డి & రెడ్డి కాలనీలో సాయిసుధ హాస్పిటల్ రోడ్డులో Q Scans Buildingలో రెండు లేదా నాలుగు అంతస్తులు బాడుగకు కలదు. ఫోన్ : 81063 47899, 62813 86973
AJT - 187467


WANTED
Female English and Science Teacher for Primary Classes. Contact in person. Bhuvaneswari Vidyanikethan, Tiruchanur. Contact in person. - 99663 71716
AJT - 4158

WANTED
తిరుపతిలో ప్రముఖ Stay Home నందు పనిచేయుటకు M/F రిసెప్షనిస్ట్ కావలెను. జీతం : 15K, Cont. : 94411 82799, 90149 55669
AJT - 4160

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

గంజాయి అమ్మకాలపై ప్రత్యేక నిఘా



సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరు, ఆగస్టు 4: గంజాయి అమ్మకాలను నియంత్రించేందుకు ప్రత్యేక నిఘా ఉంచామని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అరుంధతీయపాళెంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పలు అనుమానిత ప్రాంతాల్లో కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా కొత్తవ్యక్తుల సంచారం ఉంటే పోలీస్‌శాఖకు ప్రజలు సమాచారం అందించాలన్నారు. అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిపై రౌడీషీట్ తెరుస్తామన్నారు. గంజాయి విక్రయాలు చేపట్టి పట్టుబడితే రెండు కేసులు, ఎక్కువ నమోదు అయిన వారిపై పీడీయాక్ట్ నమోదు చేస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ పాపారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుస్తులు, ఆహార పొట్లాల పంపిణీ



గూడూరు అర్బన్, ఆగస్టు 4: స్థానిక ప్రగతి సేవాసంస్థ కార్యాలయంలో ఆదివారం మహిళలకు దుస్తులు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కే.చంద్రశేఖర్, సురేష్‌రెడ్డి, రాము, శ్రీనివాసులు, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని పలు ఆలయాల వద్ద నిరుపేదలకు పోటుపాళెం మాజీ ఎంపీటీసీ వాకాటి ప్రభాకర్, గురుస్వామి, మధు ఆధ్వర్యంలో ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

● మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం



వేణుగోపాల్ దంపతులను అభినందిస్తున్న విఠపు, ఉపాధ్యాయులు

కోట, ఆగస్టు 4 : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. కోట పట్టణం లోని రెడ్డి సంక్షేమ భవన్‌లో ఆదివారం చిట్టమూరు మండలం మల్లాంలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఈదూరు వేణుగోపాల్‌కు యూటీఎఫ్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా విఠపు బాలసుబ్రహ్మణ్యంతోపాటు పలువురు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు వేణుగోపాల్ దంపతులను పూలమాలలు, శాలువాలతో అభినందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మనోహర్, మస్తానయ్య, రాజ్‌కుమార్‌లతోపాటు రాజశేఖర్, ముత్యాలురెడ్డి, చలపతి, నిర్మల, శేఖర్, బాబురెడ్డి, ఎస్ఎస్‌నాయుడు, నవకోటేశ్వరరావు, చంద్రశేఖర్, పరంధామయ్య తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు



కోట, ఆగస్టు 4 : ప్రతిభా పాటవాలు కలిగిన ప్రతి విద్యార్థికి అండగా ఉంటామని షిరిడీసాయి అక్షయ సేవాసమితి అధ్యక్షుడు అల్లం రమణయ్య హామీ ఇచ్చారు. కోటలోని కోటమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం ప్రతిభా పాటవాలు కలిగిన ఉమ్మడి నెల్లూరు, తిరుపతి జిల్లాలలోని పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు జరిగాయి. 10వ తరగతి, ఇంటర్, ఇంజనీరింగ్‌లలో ఉన్న పేద విద్యార్థులకు సుమారు 40 మందికి నగదు అందజేశారు. ముగ్గురు నిరుపేద మహిళలకు మూడు కుట్టుమిషన్‌లు, ఇద్దరు దివ్యాంగులకు రెండు ట్రై సైకిళ్లు, ఒక విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను అందజేశారు. అనంతరం 5 మంది రిటైర్డ్ ఉపాధ్యాయులను షీల్డ్‌లతో అభినందించారు. ప్రముఖ సైకాలజిస్టు కర్లపూడి కృష్ణయ్య విద్యార్థులకు ఏకాగ్రతపై అవగాహన కల్పించారు.

మోమిడిలో క్రికెట్ పోటీలు

చిల్లకూరు, ఆగస్టు 4: మండలంలోని మోమిడిలో శశికుమార్, శేషేంద్ర జ్ఞాపకార్థం స్థానిక యువత ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం జరిగాయి. మొదటి మ్యాచ్ కొత్తపట్నం-జిందాల్ జట్ల మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన కొత్తపట్నం 10ఓవర్లలో 6 వికెట్లకు 93 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జిందాల్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 96పరుగులు చేసి విజయం సాధించింది. రెండో మ్యాచ్ చింతవరం-గోపాలపురం జట్ల మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన చింతవరం జట్టు 8.4 ఓవర్లలో 38 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన గోపాలపురం జట్టు 3.2 ఓవర్లలో 7 వికెట్లకు 39 పరుగులు చేసి గెలుపొందింది. మూడో మ్యాచ్ మోమిడి- రొయ్యలపాళెం జట్లు మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన మోమిడి జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 78 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన రొయ్యలపాళెం జట్టు 9 ఓవర్లలో 7 వికెట్లకు 84 పరుగులు చేసి విజయం సాధించింది.

వరిలో తెల్ల కంకుల బెడద



సగానికి పైగా పోయిన తెల్ల కంకులు

పెళ్లకూరు, ఆగస్టు 4 : మండలంలో వరి రైతులను తెల్ల కంకుల బెడద వేధిస్తోంది వరి కంకులు తెల్లబడి పోతుండడంతో దిగుబడి తగ్గిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో పసుపుకండ్రిగ, నెలబల్లి, కొత్తూరు, అనకవోలు, పెరుమాళ్లపల్లి, కప్పగుంటకండ్రిగ తదితర గ్రామాల్లో రైతులు 702 ఎకరాలలో వరి సాగు చేశారు. ప్రస్తుతం 250 ఎకరాలకుపైగా కోతలు ప్రారంభమయ్యాయి. పొట్ట, వెన్ను దశలో ఉన్న వరిలో ఉధృతంగా తెల్ల కంకులు ఉండడంతో పంట దిగుబడులపై పెనుప్రభావం చూపుతుందని రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి గొడవర్తి ప్రవీణ మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడడంతో చీడ పీడలు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, సస్యరక్షణ చర్యలతో పంటలను కాపాడుకోవచ్చునని అన్నారు.

ముత్యాలమ్మకు పూజలు



చిల్లకూరు, ఆగస్టు 4: మండలంలోని తూర్పుకనుపూరులో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు ఆలయం వద్ద పొంగళ్లు పెట్టి నైవేద్యం నివేదించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం ఎదుట ఉన్న త్రిశూలం వద్ద టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



గూడూరు, ఆగస్టు 4: గూడూరు గ్రామదేవత తాళమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాళమ్మ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణ, సమీప ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణంలో పొంగళ్లు పెట్టుకుని మొక్కులు తీర్చుకున్నారు.

అమావాస్య ప్రత్యేక పూజలు



నాయుడుపేట టౌన్, ఆగస్టు 4 : మండలంలోని చలివేంద్రం వద్ద వెలసిన వైద్య వీరరాఘవులస్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరరాఘవులస్వామిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఆదివారం ఆడి అమావాస్య 65 సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటి అమావాస్య కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీరరాఘవులస్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త అమ్మణ్ణమ్మ, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆపరేటర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

కోట, ఆగస్టు 4 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోలింక్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు చెందిన నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు జరిగాయి. శ్రీసిటీలో ఖాళీగా ఉన్న ఆపరేటర్ పోస్టులకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. నియోలింక్ సంస్థ ప్రతినిధులు ఆయా ఉద్యోగాలకు సంబంధించి ఎంపికైన నిరుద్యోగులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

తల్లిపాలు ఆరోగ్యవంతం

గూడూరు, ఆగస్టు 4: పుట్టినబిడ్డకు మొదటి ఆరు నెలలు క్రమం తప్పకుండా తల్లిపాలు ఇస్తే చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉంటారని డాక్టర్ తనూజ అన్నారు. ఆదివారం స్థానిక సరస్వతి శిశుమందిరంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో రోగనిరోధకశక్తి ఉంటుందన్నారు. బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెహబూబి, అనిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వేమిరెడ్డికి సన్మానం



గూడూరు, ఆగస్టు 4: నెల్లూరులోని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో ఆదివారం గూడూరుకు చెందిన బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎంపీని సన్మానించారు. ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ గూడూరులో బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య భవన నిర్మాణానికి ఎంపీ సహకారం అందించడంతో ఆయనను కలిసి సన్మానించామన్నారు. కార్యక్రమంలో శిరోమణిశర్మ, శివకుమార్, శ్రీనివాసరావు, నరసింహారావు, కమలకుమారి, గాయత్రి పాల్గొన్నారు.

తడలో నేత్రదానం



వెంకటరత్నం రెడ్డి (ఫైల్)

తడ, ఆగస్టు 4 : తడలో ఆదివారం 440వ నేత్రదానం నమోదైంది. మాంబట్టు గ్రామానికి చెందిన కాకు వెంకటరత్నంరెడ్డి(84) అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో కుటుంబసభ్యులు ఆయన నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి ఆ మేరకు సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజా సేవాసంస్థకు సమాచారం అందించారు. వారి సహకారంతో చెన్నై శంకర్ నేత్రాలయ్య ఆసుపత్రి వైద్యులు వెంకటరత్నంరెడ్డి కంటిలోని రెటీనాను సేకరించారు. ఆచార్య భరద్వాజా సేవాసంస్థ ఆధ్వర్యంలో ఇది 440వ నేత్రదానం అని సంస్థ సభ్యులు మన్నెముద్దు శ్రీనివాసులు తదితరులు తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



గూడూరు అర్బన్, ఆగస్టు 4: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో రైలుపట్టాలపై ఆదివారం ఓ వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని రైల్వేసిబ్బంది గుర్తించి రైల్వే జీఆర్ పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఇందిరమ్మ కాలనీకి చెందిన నాగూర్(46) చిన్నపాటి పనులు చేసుకుని జీవన సాగిస్తుంటాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపానికి లోనైన నాగూర్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు రైల్వేజీఆర్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోస్తరు వర్షానికే వాలిపోయిన వరి పైరు







గూడలి వద్ద వాలిపోయిన వరి పంట, దక్షిణపాలం వద్ద పూర్తిగా నీటిలో పడిపోయిన వరి, సూళ్లూరుపేట గాండ్లవీధిలో నిలచిన వర్షపు నీరు

కోట, ఆగస్టు 4: మండలంలో రెండురోజులుగా రాత్రి కురుస్తున్న మోస్తరు వర్షానికి వరిపైర్లు పూర్తిగా వాలిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రధానంగా గూడలి, దక్షిణపాలం, వెంకన్నపాళెం, తిమ్మానాయుడుపాళెం, రుద్రవరం గ్రామాల్లో రైతులు ఎక్కువగా 1010 రకం వరి సాగు చేశారు. అయితే ఎడగారుసాగు కింద చేపట్టిన ఈ పంట మొదట్లో చెదురుమదురుగా కురిసిన వర్షాకు పంటలకు ఊపిరిపోసినట్లు అయింది. అయితే ప్రస్తుతం ఆయా పంటలన్నీ వెన్ను, చిరుపొట్టదశలో ఉన్నాయి. పంటల దిగుబడి ఎక్కువగా వస్తుంది అనుకున్న నేపథ్యంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షం రైతుల ఆశలపై నీళ్లుచల్లినట్లయింది. దాదాపుగా వెన్నుదశలో ఉన్న పైర్లు అన్ని వాలిపోవడంతో పంటంతా పాచిపోయి పనికిరాకుండా పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెదురు మదురుగా వర్షం పడుతూనే ఉంటే ధాన్యం మొలకెత్తే ప్రమాదం ఉంది.

సూళ్లూరుపేటలో వర్షం

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోతతో అల్లాడిపోయిన పట్టణవాసులకు సాయంత్రం గంటసేపు వర్షం పడడంతో కాస్త ఉపశమనం కలిగింది. గాండ్లవీధి, సాయినగర్, జీఎన్‌టీ రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, షార్ బస్టాండు సమీపంలో రోడ్డుపై వర్షపునీరు చేరి పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులుపడ్డారు. పొట్ట దశలో ఉన్న వరి పంటకు కూడా ఈ వర్షంతో ఎంతో మేలు చేకూరిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి హామీ నెరవేర్చేదిశగా చంద్రబాబు అడుగులు

సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

తడ, ఆగస్టు 4 : ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదిశగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. ఆదివారం తడలో టీడీపీ విజయాన్ని పురస్కరించుకొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బజారువీధుల్లో ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు పింఛను రూ.4వేలుగా చేసి ఏప్రిల్ నుంచి ఆ పెంచిన పింఛన్‌ను అందజేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. కొద్దిరోజుల్లోనే సూపర్ సిక్స్‌లోని మిగిలిన పథకాలన్నీ అమలు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈనెల 15వ తేదీన అన్న క్యాంటీన్లు ప్రారంభమవుతున్నాయని, సూళ్లూరుపేట, నాయుడుపేటల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పులికాట్ ముఖద్వారాలను తెరిపించి మత్స్యకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మండల అధ్యక్షుడు మురళీరెడ్డి, నీలకంఠం, రవి, రాజారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శివాజీ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీపై వివాదం

విజయోత్సవ సభ, ర్యాలీ సందర్భంగా టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వివాదానికి దారితీశాయి. కొన్ని ఫ్లెక్సీలలో ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ ఫొటోను ముద్రించకపోవడంతో ఆయన వర్గం నాయకులు భగ్గుమన్నారు. ఆదివారం ఉదయమే కొండేపాటి వర్గం నాయకులు సెల్వం, బొమ్మన పళణి, సుదర్శన్, టీకె శ్రీనివాసన్ తదితరులు సూళ్లూరుపేటలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి అక్కడ తమ అసమ్మతిని తెలియజేశారు. నెలవల సుబ్రహ్మణ్యం కల్పించుకుని సర్దిచెప్పారు. అయితే కొండేపాటి వర్గం నాయకులు మాత్రం ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. కొంత కాలంగా వర్గాలుగా విడిపోయి ఎన్నికల సమయంలో కలసి పనిచేసినట్లుగా కన్పించినా ఆ తరువాత ఎవరికి వారే గ్రూపు రాజకీయాలు కొనసాగిస్తున్నారు.

ఎమ్మెల్యే విజయశ్రీకి సన్మానం

సూళ్లూరుపేట : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తడ మండల టీడీపీ నాయకులు బొమ్మన పళణి, సుదర్శనరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం, టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డిని సన్మానించారు. తడ మండల అభివృద్ధికి నిధులు వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీకే శ్రీనివాసన్, రవి, జయపాల్, భాస్కర్, దేశప్పపరుమన్, నరసింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.12 కోట్లతో మౌలిక వసతులు : నెలవల



మాట్లాడుతున్న మాజీ ఎంపీ నెలవల, టీడీపీ నాయకులు

సూళ్లూరుపేట, ఆగస్టు 4: సూళ్లూరుపేట నియోజకవర్గంలో రూ.12 కోట్లతో మౌలిక వసతులు కల్పించనున్నట్లు మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం ఆయన టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న 6 మండలాల్లో ప్రతి మండలానికి రూ.2 కోట్ల చొప్పున సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణాలకు ప్రభుత్వం రూ.12 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో గ్రామాల్లో అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రైన్లతో పాటు మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.24 కోట్లతో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి అభివృద్ధికి బాటవేశారన్నారు. వైసీపీ హయాంలో 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో కనీసం కిలో మీటరు సీసీ రోడ్డు కూడా వేయలేదని విమర్శించారు. మళ్లీ చంద్రబాబు హయాంలో ఎన్ఆర్ఏసీ నిధులతో గ్రామాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్లు నిర్మాణానికి ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నట్లు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, టీడీపీ నాయకులు వాసం రెడ్డి సుధాకర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, టీకే శ్రీనివాసన్, మీజూరు వెంకటేశ్వర్లు రెడ్డి, రమణయ్య, శశిధర్, ఆలీబాయ్, వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ డిప్యూటీఈవోగా వెంకటేశ్వరరావు

తిరుమల, ఆగస్టు 4 (ఆంధ్ర జ్యోతి): గుంటూరు మెప్మా ఎండీగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వరరావు టీటీడీ డిప్యూటీ ఈవోగా నియమితులయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన క్రమంలో టీటీడీలో భారీగా బదిలీలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న వెంకటేశ్వరరావును టీటీడీ డిప్యూటీఈవోగా నియమిస్తూ ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్ మిశ్రా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

హౌసింగ్‌లో అవినీతి నిగ్గు తేల్చాలి

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 4: గత వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన హౌసింగ్ కుంభకోణంపై విచారణ జరపాలని తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి గుత్తా శరత్ కలసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి పార్థసారథిని ఆదివారం అలిపిరి వద్ద టౌన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ పులుగోరు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గుత్తా శరత్ మంత్రిని కలసి శాలువా కప్పి వినతి పత్రం అందచేశారు. పులుగోరు మురళీకృష్ణారెడ్డి, గుత్తా శరత్‌లు మాట్లాడుతూ జిల్లాలో జగనన్నకాలనీల్లో భారీ ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఇందులో కొందరు ప్రజా ప్రతినిధుల పాత్ర ఉందన్నారు. నామినేటెడ్ పదవుల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యువతపై నమోదైన కేసులు రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు శరత్ చెప్పారు.

ప్రైవేట్ అంబులెన్స్‌ల అక్రమాలు అరికట్టండి

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఆగస్టు 4: తిరుపతిలోని ఆసుపత్రుల వద్ద ప్రైవేట్ అంబులెన్స్‌ల అక్రమాలను అరికట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌కు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఆదివారం మంత్రిని కలిసిన ఆయన ఆ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తిరుపతి పెద్ద వైద్య కేంద్రం కావడంతో పొరుగు జిల్లాల నుంచి వేలాది మంది రోగులు తిరుపతికి వస్తుంటారన్నారు. మృతదేహాలను స్వస్థలాలకు తీసుకెళ్లేందుకు గతంలో టీడీపీ ప్రభుత్వం మహా ప్రస్థానం పేరిట వాహనాలను ఏర్పాటుచేసిందన్నారు. ఐదేళ్లుగా మహా ప్రస్థానం డ్రైవర్లు మృతుల కుటుంబీకుల నుంచి డబ్బు గుంజుతున్నారన్నారు. రుయా, స్విమ్స్, మెటర్నిటీ, చిన్నపిల్లల ఆసుపత్రుల వద్ద అంబులెన్స్ డ్రైవర్లు రింగ్‌గా ఏర్పడి అడిగినంత ఇస్తేగాని అంబులెన్స్ సేవలు అందించడం లేదన్నారు. వీరి ఆగడాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పార్థివ శివలింగాలకు ప్రత్యేక పూజలు



తిరుపతి అర్బన్, ఆగస్టు 4: స్థానిక తిరుమల బైపాస్ రోడ్డులోని శ్రీవారి సన్నిధిలో పార్థివ శివలింగాలకు మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీలో నవంబరు 4నుంచి 11వరకు సద్గురు సామవేదం షణ్ముఖశర్మ పలు క్రతువులు నిర్వహించనున్న నేపథ్యంలో తిరుపతికి చెందిన సేవా కుటుంబ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాదాపు రెండు లక్షల పార్థివ శివలింగాలను తయారు చేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ ఆదివారం ఉదయం శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కాశీకి తరలింపు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు మాజీ సభ్యులు ముర్రంశెట్టి రాములు, ట్రస్టు ప్రతినిధులు మద్దుల సరళరాజ్‌కుమార్, శ్రీదేవి, సాయి, చందు, రాజమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత యువజన మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా శంకర్‌యాదవ్

తిరుపతి అర్బన్, ఆగస్టు 4: ఆలిండియా యువజన మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా తిరుపతికి చెందిన శంకర్‌యాదవ్ నియమితులయ్యారు. ఆదివారం న్యూఢిల్లీలో సంఘం జాతీయ మహాసభ సమావేశం జరిగింది. ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు అన్నా రామచంద్రయాదవ్, ప్రధాన కార్యదర్శి నత్తు నరేంద్రయాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు చేతుల మీదుగా శంకర్‌యాదవ్ నియామక పత్రాన్ని అందుకున్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.76 కోట్లు

తిరుమల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.76 కోట్లు లభించింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శనివారం లెక్కించి, ఆదివారం ఉదయం ప్రకటించింది. శనివారం 75,140 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 28,256 మంది తలనీలాలు సమర్పించారు.

వెంకన్న సేవలో ప్రముఖులు



తిరుమల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం మంత్రి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలందరూ ఎన్డీయే కూటమిని గెలిపించారన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించనన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 4: అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అలిపిరి ఇన్‌చార్జి సీఐ జయనాయక్ కథనం మేరకు.. కాంచీపురానికి చెందిన సంపత్‌కుమార్(50) సెకండ్ హ్యాండ్ వాహనాలను కొనుగోలు చేసి విక్రయించేవాడు. ఈనెల 2న అలిపిరి పోలీసు స్టేషన్ పరిధిలోని లాడ్జిలో రూము అద్దెకు తీసుకున్నాడు. రెండు రోజులుగా అతను బయటకు రాకపోవడంతో లాడ్జి సిబ్బంది తలుపులు పగులకొట్టి చూశారు. గదిలో మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారమిచ్చారు. వారు మృతదేహాన్ని రుయాకు తరలించారు. మృతుని బంధువులకు సమాచారం అందించారు. అప్పుల పాలు కావడంతో జీవితంపై విరక్తి చెంది విషం తాగి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

తక్షణమే బీసీ కులగణన చేపట్టాలి

తిరుపతిరూరల్, ఆగస్టు4: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర బీసీ కులగణన చేపట్టాలని ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విజయవాడలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆయన ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి వినతి సమర్పించారు. బీసీ హాస్టల్స్‌కి శాశ్వత భవన నిర్మాణాలు, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సుల బీసీ విద్యార్థులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఉపకార వేతనాలు, స్టైఫండ్ పెంపు, ప్రభుత్వ ఉద్యోగాలలో(ఔట్‌సోర్సింగ్, టైమ్‌స్కేల్, కాంట్రాక్ట్)రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, నామినేటెడ్ పోస్టుల్లో సామాజిక న్యాయం తదితర అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించినట్లు ఆయన తెలిపారు.

ఉపాధ్యాయులను ఆదాయపన్ను నుంచి మినహాయించండి

తిరుపతి(విద్య), ఆగస్టు 4: ఉపాధ్యాయులను ఆదాయపన్ను నుంచి వినహాయించాలని ఆపస్ నేతలు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను కోరారు. ఆదివారం తిరుపతిలో ఆయనను ఆపస్ నేతలు బాలాజీ, సాంబిరెడ్డి, దేవరాజులు కలిసి ఈ మేరకు విజ్ఞాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్ అమలులో ఉన్న ఇబ్బందులను తొలగించి అన్ని కేడర్ల ప్రమోషన్లకు మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ జీడీపీలో 10 శాతం, రాష్ట్ర ప్రభుత్వ జీడీపీలో 30 శాతం విద్యపై ఖర్చు చేసేందుకు కృషి చేయాలని ఆయనను కోరారు. ఆపస్ నాయకులు దాము, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

భక్తులతో కిక్కిరిసిన ముక్కంటి ఆలయం



ముక్కంటి ఆలయం వద్ద భక్తులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీతో కిక్కిరిసింది. వారాంతపు సెలవుతో పాటు ఆషాఢ అమావాస్య కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 30వేలమంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఇందులో రూ.200 శీఘ్ర దర్శనం టిక్కెట్ల ద్వారా 5,081మంది, రూ.50 టిక్కెట్ల ద్వారా 3,081మంది భక్తులు దర్శించు కున్నారు. ఇక రూ.500 టిక్కెట్ల ద్వారా 5,183మంది, రూ.750 టిక్కెట్ల ద్వారా 2,288, రూ.1,500 టిక్కెట్ల ద్వారా 933మంది, రూ.2,500 టిక్కెట్ల ద్వారా 610 మంది, రూ.5వేలు టిక్కెట్ల ద్వారా 154 మంది భక్తులు రాహుకేతు పూజలు చేయించుకున్నారు. ఇక ఐదు రకాల ప్రసాదాలు కలిపి 29,905 అమ్ముడైనట్లు ఆలయ అధికారులు తెలిపారు.

వైద్యశాస్త్ర ఆవిష్కరణలకు ప్రోత్సాహం

అమర ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ప్రసాద్ గౌరినేని



ఒప్పంద పత్రాలతో డాక్టర్ ప్రసాద్ గౌరినేని, డాక్టర్ కరామిషా

రేణిగుంట, ఆగస్టు 4: వైద్యశాస్త్రంలో ఆవిష్కరణలను అమర ఆస్పత్రి ప్రోత్సహిస్తుందని చైర్మన్ డాక్టర్ ప్రసాద్ గౌరినేని అన్నారు. బెలారస్‌కు చెందిన గోమెలు స్టేట్ మెడికల్ యూనివర్శిటీతో అమర ఆస్పత్రి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ గౌరినేని, జీఎస్ఎంయూ డీన్ డాక్టర్ కరామిషా మాట్లాడుతూ జీఎస్ఎంయూ, అమర ఆస్పత్రి వైద్యరంగంలో విద్య, సంస్కృతిక సహకారాన్ని పెంపొందించ డానికి ఈ ఒప్పందం ద్వారా ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. రెండు సంస్థల మధ్య క్లినికల్, అబ్జర్వర్షిప్ శిక్షణ కార్యక్రమాలు, పరిశోధన సహకారాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఒప్పందం చేసుకున్నామని, ఇకపై జీఎస్ఎంయూ విద్యార్థులు అమర ఆస్పత్రిలో క్లినికల్ శిక్షణ పొందే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో అమరా ఆస్పత్రి సీఈవో వేణుగోపాల నాయుడు, మెడికో అబ్రాడ్ చైర్మన్ రాజారాం, పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పక్కా ఇళ్లు మంజూరు చేయండి

వరదయ్యపాళెం, ఆగస్టు 4: వరదయ్యపాళెం మండలంలోని కంచరపాళెం పంచాయతీ గిరిజనకాలనీ వాసులు తమకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. 40 ఏళ్లుగా పూరిగుడిసెల్లో నివసిస్తున్న తమను ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా తమ గోడు పట్టించు కోలేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులు తమ కాలనీకి వస్తారని, ఆ తరువాత ఇటువైపు కన్నెత్తి చూడరని వాపోతున్నారు. ఒకే గుడిసెలో రెండు మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నామని చెప్పారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోందన్నారు. వర్షాలు, ఈదుర గాలులకు గుడిసెలు దెబ్బతింటున్నాయని, ఆ సమయంలో మాత్రం రూ.వెయ్యి, రూ.2వేలు, పూర్తిగా ఇల్లు కోల్పోతే రూ.6వేలు మాత్రం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఆధార్, రేషన్ కార్డులు ఉన్నా ఇళ్లు మంజూరు చేయడం లేదని కాలనీ వాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు పక్కా ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని వారు కోరుతున్నారు.

పుత్తూరు వార్తలు

ఈ వాహనాలు తుప్పు పట్టాల్సిందేనా?



నిరుపయోగంగా ఉన్న చెత్త తరలింపు వాహనాలు

పుత్తూరు టౌన్, ఆగస్టు 4: పుత్తూరు మున్సిపాలిటీలో చెత్తను తరలించడానికి కొనుగోలు చేసిన యంత్రాలను నిరుపయోగంగా ఉన్నాయి. పట్టణంలో పోగయ్యే చెత్తను తరలించేందుకు ఒక్కోటి రూ.13 లక్షల వ్యయంతో 13 యంత్రాలను కొన్నారు. అయితే ఇప్పటి వరకు వాటిని వినియోగించకుండా పాత బస్టాండ్ సమీపంలో పార్కింగ్ చేశారు. దీంతో అవి ఎండకు ఎండి, వానకు తడిచి తుప్పు పట్టిపోతున్నాయి. చెత్త తరలింపు యంత్రాలను వినియోగంలోకి తీసువచ్చి ప్రజాధనం వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని టీడీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవరత్నం నాయుడు ఇటీవల జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అధికారులను కోరారు. మరోవైపు మున్సిపాలిటీలో అక్కడికక్కడ చెత్త పేరుకుపోయి పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ఇప్పటికికై మున్సిపల్ అధికారులు స్పందించి చెత్త తరలింపు వాహనాలను వినియోగించడంతో పాటు పట్టణంలో పారిశుధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

రేషన్ షాపుల ద్వారానే బియ్యం పంపిణీ



పాదిరేడులో చౌక బియ్యం అందజేస్తున్న టీడీపీ నాయకులు

వడమాలపేట, ఆగస్టు 4: లబ్ధిదారులందరికీ రేషన్ షాపుల ద్వారానే బియ్యం, నిత్యావసరకులు అందజేస్తామని చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి ధనంజయులు నాయుడు చెప్పారు. వడమాలపేట మండలంలోని పాదిరేడులో నూతనంగా రేషన్ షాప్ ఆదివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో బియ్యంతో పాటు నూనె, కందిపప్పు, రాగులు తదితర నిత్యావసర సరుకులను రాయితీ ధరలతో అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు హేమాద్రి, దాము యాదవ్, జగదీష్, కృష్ణమనాయుడు, కేతన్ చౌదరి, చందు, వెంకటేష్, సురేష్, మహేంద్ర, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వన్‌టౌన్ సీఐ నరసింహారావు కథనం మేరకు.... రేణిగుంట భగత్‌సింగ్ కాలనీకి చెందిన వెంకటేష్ కుటుంబ కలహాలతో కొద్దిరోజులుగా ఇంటి నుంచి బయటకు వచ్చి ఒంటరిగా జీవనం సాగించేవాడు. ఆదివారం శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ సమీపంలో విషం తాగి రోడ్డుపై కుప్పకూలిపోయాడు. స్థానికులు గుర్తించి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. వన్‌టౌన్ పోలీసులు ప్రభుత్వాస్పత్రికి చేరుకుని మృతుడి వివరాలు నమోదు చేసుకుని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మత మార్పిడి బెదిరింపులపై కేసు నమోదు

ఏర్పేడు, ఆగస్టు 4: రేణిగుంట మండలం అన్నయ్య నగర్‌కు చెందిన నలుగురు వ్యక్తులు తమ కుటుంబాన్ని మత మార్పిడి చేసుకోవాలని బెదిరించారని ఏర్పేడు మండ లం మునగలపాళెం గ్రామానికి చెందిన వెంకటరమణ ఆదివారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్నయ్యనగర్‌కు చెందిన శ్యాముల్, రెడ్డిలక్ష్మి, నాగభూష ణమ్మ, యశోధ తమ ఇంటికి వచ్చి మతమార్పిడి చేసుకో వాలని అడిగారని, తాము అంగీకరించకపోవడంతో బెది రింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో శ్యాముల్, రెడ్డిలక్ష్మి, నాగభూషణమ్మ, యశోధపై ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాసులు కేసు నమోదు చేశారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం

ఏర్పేడు, ఆగస్టు 4: తిరుపతిలోని స్విమ్స్, రోటరీక్లబ్ సంయుక్తంగా పాపానాయుడుపేటలోని ప్రాథమిక పాఠ శాలలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 150మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు కుమార్, ప్రభంజన్, సంధ్యారాణి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సోము రవి, కేవీ చలపతి, హేమచందర్, దామోదరం, రామ్మోహన్‌రెడ్డి, మునస్వామిశెట్టి, సర్పంచు లలితా కరుణాకర్, తంబా సుబ్రహ్మణ్యం, కుమార్,శేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరం ప్రారంభం

ఏర్పేడు, ఆగస్టు 4: ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామంలో క్రైస్తవ ప్రార్థనా మందిరాన్ని ఆదివారం మత పెద్దలు ప్రారంభించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రార్థనా మందిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్ర మంలో టీడీపీ నాయకులు రమణయ్య, వెంకటస్వామి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చెంగాళమ్మ జాతర



అంబళ్లు పోస్తున్న భక్తులు

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 4: మండలంలోని నీర్పాకోటలో చెంగాళమ్మ జాతర వైభవంగా ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన జాతరలో చివరిరోజు ఆది వారం అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో భక్తులు వేసిన అమ్మవారి ముగ్గు ఆకట్టుకుంది. ఆలయంలోని సుబ్రమణ్యస్వామి, వినాయకస్వామి విగ్రహా లకు, నవగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. చెంగాళమ్మ ఉత్సవమూర్తును గ్రామంలో ఊరేగించారు. అంబళ్లు పోశారు. మహిళలు పొంగళ్లు పెట్టారు.

ముత్తుమారియమ్మకు ప్రత్యేక పూజలు

కేవీబీపురం, ఆగస్టు 4: కేవీబీపురంలోని స్థానిక సంత మైదానం వద్ద వెలసిన ముత్తుమారియమ్మకు ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి పూజలు చేశారు. భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు సన్మానం



భానుప్రకాష్‌కు మొక్క అందిస్తున్న మల్లికార్జున నాయుడు

ఏర్పేడు, ఆగస్టు 4: నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను ఏర్పేడు మండల టీడీపీ సీనియర్ నాయకులు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రాయపనేని మల్లికార్జున నాయుడు ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. భానుప్రకాష్‌ను సన్మానించి ముక్కంటి ప్రసాదాలను అందించారు. మొక్కను బహూకరించారు. అదేవిధంగా తిరుమలలో ఈవో శ్యామలరావును ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించారు.

తాగునీటి వృథాను అరికట్టండి



రేణిగుంట, ఆగస్టు 4: రేణిగుంట పంచాయతీలో మొన్నటి వరకు నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి చొరవతో తెలుగుగంగ పైప్‌లైన్లను మరమ్మతులు చేయించి నీటిని అందించారు. అయి తే పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తాగునీరు వృథాగా పోతోంది. ఆదివారం వంతెన సమీపంలో తెలుగుగంగ పైపులైన్ మౌత్‌వాల్ నుంచి నీరు ఉబికి వృథాగా బయటకు పోతోంది. పంచా యతీ అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీని అరిక ట్టాల్సిన అవసరం ఉంది.

బాలికల హాస్టల్‌లో పారిశుధ్య పనులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: తొట్టంబేడు మండలంలోని చెన్నై రోడ్డు ధర్మరాజస్వామి ఆలయ సమీపంలో గల ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో ఆదివారం పారిశుధ్య పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి అంకయ్య, తొట్టంబేడు సర్పంచు సుబ్బయ్య ఆధ్వర్యంలో కార్మికులు హాస్టల్ ఆవరణలోని డ్రైనేజీ కాలువలో పూడికతీత, చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయించారు.





రామసేతు వంతెన వద్ద ముస్తాబైన అన్న క్యాంటీన్ - ప్రభుత్వాస్పత్రి రోడ్డులోని అన్న క్యాంటీన్‌కు మరమ్మతులు

అన్న క్యాంటీన్లకు వీడిన గ్రహణం

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: అన్న క్యాంటీన్లపై గ్రహణం వీడింది. ఐదేళ్ల క్రితం వైసీపీ అధికారం లోకి రాగానే అన్న క్యాంటీన్లను మూసివేసిన విష యం తెలిసిందే. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి రోడ్డు, రామసేతు వంతెన వద్ద రెండు అన్న క్యాంటీన్లను నెలకొల్పింది. అవి పేదలకు ఎంతో చేరువయ్యాయి. 2019లో అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను మూసివేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిం చేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ఇందుకోసం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి రోడ్డు, రామసేతు వంతెన వద్ద ఉన్న అన్న క్యాంటీన్ల భవనాలకు అధికారులు జోరుగా మరమ్మతులు చేస్తున్నారు. త్వరలో అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు.

ప్రజలందరికీ అండగా ఉంటా: ఆదిమూలం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం, ఆగస్టు 4: తనను ఆదరించి గెలిపించిన ప్రజలందరికీ అండగా ఉంటానని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. ఆది వారం నారాయణవనంలోని 1,2 వార్డుల్లో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎంపీపీ భక్తవత్సలం ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కొంతమంది తన సాయం పొంది, తనకే వెన్నుపోటు పొడిచే ప్రయత్నాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా అవనాక్షమ్మ జాతర గొడవలో సుప్రీంకోర్టు వరకు వెళ్లి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలని, తమిళ మాధ్యమం పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భాస్కరన్, ఆర్డీ గోపాల్, మాజీ ఎంపీపీ గోవిందస్వామి, మాజీ సర్పంచులు కేఎస్ రవి, దాన పరుశురామయ్య, శేఖర్, రామలింగం, మురుగన్, కుప్పస్వామి, కన్నియప్పన్, హిమాచలం, వెంటప్పన్, ఎంజీఆర్, నీలగండన్, సతీష్, సదాశివం తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల వ్యాపారి దౌర్జన్యంపై ఫిర్యాదు

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: ఎరువుల వ్యాపారి తమ నివాస గృహాల వద్ద నిత్యం లారీలను రోడ్డుపై నిలుపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ దక్షిణకైలాస్ నగర్ కాలనీవాసులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దక్షిణ కైలాస్ నగర్ కాలనీలో నివాసగృహాల మధ్య ఓ ఎరువుల వ్యాపారికి గోదాము ఉంది. అసలే ఇరుకైన రోడ్డు కావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతుండగా ఎరువుల వ్యాపారి గోదాము వద్ద రోజూ లారీలు దారికి అడ్డంగా పెడు తున్నారు. రాత్రివేళల్లో లారీలను నిలుపుకోవాల్సిందిగా స్థానికులు సూచించినా వ్యాపారి తీరు మారలేదు. ఆదివారం రోడ్డుపై అడ్డంగా లారీ ఉండటంతో స్థానికుల వాహనాలకు ఇబ్బంది ఎదురైంది. రోడ్డుపై అడ్డంగా ఉన్న లారీని తొలగించాలంటూ స్థానికులు కోరారు. దీంతో ఎరువుల వ్యాపారి ఎదురుదాడికి దిగి అసభ్య పదజాలంతో మాట్లాడారు. స్థానికులు పురపాలక సంఘ కమిష నర్ రమేష్‌బాబుకు, టూటౌన్ సీఐ రారాజుకు ఫిర్యాదు చేశారు.

యువతరం సేవాసమితి సేవలు అభినందనీయం

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: యువతరం సేవాసమితి సేవలు అభినందనీ యమని పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ పార్కు సమీపంలోని పట్టణ నిరాశ్రయుల వసతిగృహంలో యువతరం సేవాసమితి పదవ వార్షికోత్సవం నిర్వహించారు. పలువురు రక్తదానం చేశారు. అదే విధంగా రాష్ట్రంలోని పలు స్వచ్ఛందసంస్థల సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమలో అధికారులు, యువతరం సేవాసమితి సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 1989-90 పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఎక్కడెక్కడో ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులంతా పాఠశాలలో కలుసుకున్నారు. కేక్ కట్ చేసుకుని ఒకరి కొకరు తినిపించుకున్నారు. తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మధ్యాహ్నం వరకు ఉల్లాసంగా గడిపారు.

ముక్కంటి సేవలో కేంద్ర సహాయమంత్రి

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం కేంద్ర పరిశ్రమల సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

పరశురామేశ్వరుడి సేవలో స్విమ్స్ డైరెక్టర్

ఏర్పేడు, ఆగస్టు 4: తిరుపతి స్విమ్స్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్ దంపతులు ఆదివారం ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, వేదపండి తులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసా దాలను అందజేశారు. వీరితో పాటు స్విమ్స్ పీఆర్వో రాజశేఖర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ గిరినాయుడు, వేదపండితులు యోగేంద్ర పవన్‌కుమార్ శర్మ, వంశీకృష్ణశర్మ, తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

ఏర్పేడు, ఆగస్టు 4: కేరళలోని వయనాడ్ జిల్లాలో వరద బాధితులను ఆదుకునేందుకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పేడులో ఆది వారం విరాళాలు సేకరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తలారి బాలకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కలపాటి గురవమ్మ, నాయకులు లక్ష్మణ్, వీరరాఘవయ్య, గురవయ్య, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

సూచిక బోర్డుల ఏర్పాటు

రేణిగుంట, ఆగస్టు 4: రేణిగుంట ఫ్లైఓవర్ వద్ద సూచిక బోర్డులను పంచాయతీ అధికారులు ఆదివారం ఏర్పాటు చేశారు. శనివారం వైఎస్సార్ విగ్రహం వద్ద ఉన్న డివైడర్‌ను ఓ ద్విచక్ర వాహనదారుడు ఢీకొని తీవ్ర గాయాల పాలై పరిస్థితి విషమంగా మారింది. దీంతో పంచాయతీ అధికా రులు ప్రమాదాలను నివారించేందుకు డివైడర్‌కు ముందు భాగంలో రేడియం స్టిక్కర్‌తో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.

భక్తులకు అన్నదానం

శ్రీకాళహస్తి, ఆగస్టు 4: పట్టణంలోని పీవీరోడ్డులో వెలసిన అంకాలమ్మ ఆలయం వద్ద ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రావు, యశ్వంత్‌రావు, కాంత్రి కుమార్, శివకుమార్‌రెడ్డి, డాక్టర్ కృపానిధి, ఉపేందర్‌రెడ్డి, రాఘవేంద్ర, సావిత్రిబాయి, మాధవ, సాయి, సుశీల, బాబు, వినీత్‌రెడ్డి, నాగేష్, రాజేశ్వర రావు, వినోద్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఐషర్ వాహనాన్ని ఢీకొన్న బొలేరో

12మంది తమిళనాడువాసులకు గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

నాగలాపురం, ఆగస్టు 4: నాగలాపురం మండలం తిరుపతి - చెన్నై జాతీయ రహదారిపై మలిమేలు కండిగ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... తమిళనాడు తిరు వళ్లూరు జిల్లా పళ్లిపట్టు సమీపంలోని అమ్మయార్ కుప్పానికి చెందిన కొంతమంది బొలేరో వాహనంలో తమిళనాడులోని పెరియపాళెంలో ఉన్న అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో మలిమేలు కండ్రిగ వద్ద రోడ్డు పక్కన ఆగివున్న ఐషర్ వాహనాన్ని బొలేరో ఢీకొంది. ఈ ప్రమాదంలో బొలేరోలో ప్రయాణిస్తున్న 12మందికి తీవ్ర గాయాలయ్యాయి. నాగలాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనాల్లో నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన భీమారెడ్డి (60) చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా గోదాదేవి గ్రామోత్సవం

నారాయణవనం, ఆగస్టు 4: మండలంలోని కల్యాణ వెంకన్న ఆలయంలో ఆండాల్ తిరువడిపురం ఉత్సవంలో భాగంగా ఆదివారం ఆండాల్(గోదాదేవి) గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని, అమ్మవారిని మేల్కొలిపి నిత్యపూజా కైంకర్యాలు చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై ఆండాల్ అమ్మవారు గ్రామ వీధుల్లో విహరిస్తు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నారికేలా కర్పూరనీరాజనలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయాధికారి నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, SHAIK NASEEB JAN W/o SHAIK EMDAD BASHA, residing at D.No.2-257 1-1, Society Colony, Madanapalli, P&M, Annamayya Dist, AP, do hereby declare that my husband's name was changed from SHAIK EMADAD BASHA (Old Name) to SHAIK EMDAD BASHA (New Name). Henceforth, my husband's name shall be called as SHAIK EMDAD BASHA (New Name).

AJT - 187282

CHANGE OF NAME

I, VARSHINI KALUVAKOLLU W/o Chenchaiah Rangineni (Old Name) R/o 1-47, Mannavaram, Srikalahasti Mandal, Tirupati Dist, AP-517620 have changed my spouse name from Chenchaiah Rangineni to RANGINENI VENKA-MANAIDU CHENCHAIAH (New Name)

AJT - 4165

CHANGE OF NAME

I, Rangineni Venkamanaidu Chenchaiah. R/o 1-47, Mannavaram, Srikalahasti Mandal, Tirupati Dist, AP-517620 have Chenged my spouse name from Varshini Rangineni (Old Name) to Varshini Kaluvakollu (New Name)

AJT - 4164

PLOT FOR SALE

రంగంపేటలోని మోహన్ బాబు యూనివర్సిటీ ఎదురుగా గల Dollars 15లో తుడా అప్రూవల్ కలిగిన వెంచర్‌లో East Face కలిగిన ప్లాటు అమ్మబడును. సంప్ర. : 9866166111

AJT - 4154

బంగారం కొనబడును

ఏ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, పిక్సింగ్ చేయబడును.(రిజిస్టర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647

AJA- 189294

WANTED

తిరుపతి నేతాజి రోడ్డు నందు వి.ఆర్.లాడ్జి నందు పనిచేయుటకు రూమ్ బాయ్ కావలెను. తిరుపతి దగ్గరలోని వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్ : 96185 04050, 96185 04050

AJT - 154844

CHANGE OF NAME

I, Nadakuditi Sri Sai Indeevar (Old Name), R/o: 1-9-1114, F No 401, Shobha Pavani Arcade, Vidhya Nagar, Hyderabad Dt, Telangana. Do here by declared I have changed my name as NADAKUDITI SAI INDEEVAR (New Name) S/o Nadakuditi Ravi Kishore

AJT - 4163

CHANGE OF NAME

I, Nagisetty Raddaiah (Old Name), R/o: 1/231, Balija Street, Utukur, Rajampet, Annamayya Dt, A.P. Do here by declared I have changed my name as NAGISETTY REDDAIAH (New Name) S/o Nagisetty Pitchaiah

AJT - 4161

CHANGE OF NAME

I, Patan Mabubhasha (Old Name), R/o: 14/478-1, Near Railway Station, Kamalapuram, Ysr Dt, A.P. Do here by declared I have changed my name as PATAN MAHABOOB BASHA (New Name) S/o Patan Adam Khan

AJT - 4162

TOLET

తిరుపతి రెడ్డి & రెడ్డి కాలనీలో సాయిసుధ హాస్పిటల్ రోడ్డులో Q Scans Buildingలో రెండు లేదా నాలుగు అంతస్తులు బాడుగకు కలదు. ఫోన్ : 81063 47899, 62813 86973

AJT - 187467

WANTED

Female English and Science Teacher for Primary Classes. Contact in person. Bhuvaneswari Vidyanikethan, Tiruchanur. Contact in person. - 99663 71716

AJT - 4158

WANTED

తిరుపతిలో ప్రముఖ Stay Home నందు పనిచేయుటకు M/F రిసెప్షనిస్ట్ కావలెను. జీతం : 15K, Cont. : 94411 82799, 90149 55669

AJT - 4160

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, టట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి